

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 08 సెప్టెంబర్ 2025

పేజీలు 12






# గో బ్యాక్...!

చేసేదిలేక తాడిపత్రి నుంచి వెళ్లిపోయిన కేతిరెడ్డి పెద్దారెడ్డి

## కేతిరెడ్డి పెద్దారెడ్డికి తాడిపత్రి పోలీసుల ట్విస్ట్

**ఈనెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం పర్యటన కారణంగా భద్రత కల్పించలేమన్న జిల్లా ఎస్పీ**

**మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి అడ్డగింత ఒకవైపు, పోలీసుల ఆంక్షలు మరొకవైపు.. దీంతో ఎటు తిరిగి తాడిపత్రిలోకి ప్రవేశించి తీరాలన్న ఉడుం పట్టుతో హైకోర్టు తీర్పు తనకు అనుకూలంగా లేకున్నా.. సుప్రీంకోర్టుకెళ్లి తన పంతం నెగ్గించుకొని గట్టి పోలీసు భద్రత నడుమ ఎట్టకేలకు శనివారం ఉదయం తాడిపత్రి లోకి ప్రవేశించి తన నివాసానికి చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి..! వచ్చిందే ఆలస్యం.. చట్టం తీర్పును, పోలీసులను గౌరవిస్తూనే..**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** త్వరలోనే నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో పర్యటించి వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని విలేకరుల సమావేశంలో చెప్పుకొచ్చారు.. అయితే ఆయన తాడిపత్రిలోకి అడుగుపెట్టి 24 గంటలు గడవకముందే పోలీసులు ట్విస్ట్ ఇచ్చారు. అదేమంటే.. ఈనెల 10వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం పర్యటన సందర్భంగా ఆయనకు తాడిపత్రిలో తాము భద్రత కల్పించలేమని స్పష్టం చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి పర్యటన అనంతరం 10వ తేదీ తర్వాత తాడిపత్రికి రావొచ్చని పోలీసులు ఆయనకు సూచించారు. చేసేదిలేక ఆయన ఆదివారం ఉదయం తాడిపత్రి నుంచి వెళ్లిపోయారు. సార్వత్రిక ఎన్నికల ముందు, అనంతరం తాడిపత్రిలో నెలకొన్న పలు సంఘటనల నేపథ్యంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి పట్టణానికి దాదాపు 15 నెలల పాటు దూరంగా ఉండాల్సి వచ్చింది. సార్వత్రిక ఎన్నికలప్పుడు పోలింగ్ సమయంలో

మిగతా 3లో



కృష్ణా జలాలతో

## భైరవాణితిప్ప ప్రాజెక్ట్ నింపుతాం

**బీటీపీని సందర్శించిన ఎమ్మెల్యే, కాలవ మాజీ మంత్రి దేవినేని**

**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** సాగునీటి కల్పన కోసం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేయని ప్రయత్నం అంటూ లేదని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రశంసించారు. గుమ్మగట్ట మండలం బిటిపి గ్రామంలోని భైరవాణితిప్ప ప్రాజెక్టును ఆదివారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి దేవినేని మాట్లాడుతూ... వెనుకబడ్డ రాయదుర్గం ప్రాంతానికి సాగునీరు తీసుకు రావడానికి కాలవ శ్రీనివాసులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కర్ణాటక పరివాహక ప్రాంతంలో వేదవతి నదిపై అనేక ప్రాజెక్టులు వెలియడంతో బిటిపికి వర్షం నీటి జాడ కనుమరుగయ్యే రోజులు వచ్చాయన్నారు. ఇటీవల రూ.3వేల కోట్ల వ్యయంతో హంద్రీనీవా కాలువను విస్తరించడం జరిగిందన్నారు. మాల్యాల నుండి జీడిపల్లికి కాలువను విస్తరించడంతో ఎక్కువ నీటిని జీడిపల్లికి

మిగతా 2లో



# అవినీతికి నిలయాలు..! తహశీల్దారు కార్యాలయాలు..!

**తహశీల్దారు కార్యాలయాల్లో మామూళ్ల గోల**

- ముడుపులు ముట్టనిదే కదలని దస్త్రాలు
- రైతులను దండుకుంటున్న దళారులు
- అక్రమార్కులకు సులభంగా పనులు
- పాసు పుస్తకాలు, టైటిల్ డీడ్ల జారీలో జాప్యం
- నిబంధనల పేరుతో ఇబ్బందులు

**తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని తహశీల్దారు కార్యాలయాలు అవినీతికి నిలయాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్లు ముట్ట చెప్పనిదే పనులు కావడం లేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. వివిధ పనుల కోసం వచ్చేవారిని తిప్పుకుంటూ విసిగిపోయి చివరకు లంచాలు ఇచ్చి పనులు చేయించుకునేలా చేస్తున్నారని వాపోతున్నారు. పాసు పుస్తకాలు, 1బీ అడంగళ్లు, వివిధ ధ్రువీకరణ పత్రాలు రెవెన్యూ అధికారులకు కాసులు కురిపిస్తున్నాయి.**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అవినీతి కూపంలో వ్యవస్థ చిక్కుకుపోయిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బాధితులు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం, చర్యలు నామమాత్రంగా ఉండడంతో రెవెన్యూ యంత్రాంగం చెలరేగిపోతోంది. అర్హులకు పని చేసేందుకు ముందుకు రాని వారు అక్రమా ర్కులకు మాత్రం అడిగినంతలోనే కోరిన పనులు చేస్తున్నారు.

మిగతా 02



# చోద్యం చూస్తున్న వైద్య ఆరోగ్యశాఖ.. పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం

**వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఏకంగా జిల్లా కేంద్రంలోని పిసిపి ఎన్‌డిటి యాక్ట్‌కు తూట్లు పొడుస్తున్న వైనం యథేచ్ఛగా కొనసాగుతోంది. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన అత్యంత కీలకంగా వ్యవహరించాల్సిన సదరు నిఘవర్గాలు పూర్తిగా నిద్ర వస్తలో ఉండడంతో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** గత నెలలో ఏకంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న రమణ నాయక్ అనే వైద్యుడు ఓ గర్భవతిని పొట్టన పెట్టుకున్న ఘటన మరువక ముందే ఓ అభాగ్యురాలు పెళ్లి కాకముందే గర్భం దాల్చి ఏకంగా అబార్షన్ చేసుకునేందుకు నగరం నడిబొడ్డున ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో అబార్షన్ చేసే సమయంలో మృతి చెందింది.

03

**పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం...**

- అబార్షన్‌తో ఇద్దరు మృత్యువాత
- నిద్రపోతున్న నిఘా నేత్రం
- పిసిపి ఎన్‌డిటి యాక్ట్ కాగితాలకే పరిమితం....
- వైద్య ఆరోగ్యశాఖ అధికారుల నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు
- మామూళ్లతోనే సరిపెడుతున్నారంటూ బహిరంగ విమర్శలు..

## చంద్రగ్రహణం సందర్భంగా మురడి అంజన్న ఆలయం మూసివేత



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలో ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయం చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం నుంచే మూసివేసారు... ఈ సందర్భంగా ఆల ఈవో కే నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు చంద్రగ్రహణం ఎఫెక్టో మూసివేసినట్లు పేర్కొన్నారు ... తిరిగి స్వామివారి పునర్దర్శనం సోమవారం ఉదయం వేకువజాము నుంచి ప్రారంభమైతున్నట్లు ఆలయ అర్చకులు పవన్ ప్రకటనలో తెలిపారు.

## రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉంచాలి

### ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి మల్లికార్జున

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రైతుల పంటల సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంచాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి .మల్లికార్జున కూటమి ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటన డిమాండ్ చేశారు.ఖరీఫ్ లో సరిపడినంత యూరియా సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలంపై సిపిఐ, ఏపి రైతు సంఘం సోమవారం చేపట్టే ఆందోళనకు జిల్లా రైతాంగం తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.గత ఏడాది అతివృష్టి, అనావృష్టితో అనంతపురం జిల్లా రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, విత్తనాలు, ఎరువులు సరైన సమయంలో సరఫరా చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ముఖ్యంగా బ్లాక్ మార్కెట్‌కు యూరియా తరలించడంతో రైతుకు తీవ్ర కష్టాలు వచ్చాయని,బస్తా యూరియా రూ.260 అమ్మాల్సిన యూరియా రూ.350 నుంచి రూ.400కు అమ్మే పరిస్థితి కల్పించారు. అనంతపురం జిల్లాలో 8.50 లక్షల ఎకరాలు సాగుభూమి ఉంటే సాగైంది కేవలం 4.30 లక్షల ఎకరాలు మాత్రమే. కానీ యూరియా ప్రైవేట్ బ్లాక్ మార్కెటుకి తరలిపోయిందన్నారు.గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపించామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా ఇంకా యూరియా కొరత వేధిస్తోందన్నారు.సమస్యలపై రైతులు, ప్రతిపక్షాలు మాట్లాడితే యూరియా కొరత లేనప్పటికీ ప్రతిపక్ష పార్టీలు కావాలనే రాజకీయం చేస్తున్నారని చెప్పడం దారుణం అన్నారు.

## బయోమెట్రిక్ ఆధారంగా ఎరువుల విక్రయాలు జరగాలి

### ఏడిఏ ఎస్ సత్యనారాయణ



విడపనకల్, మేజర్ న్యూస్ : ఎరువుల దుకాణదారులు బయోమెట్రిక్ ఆధారంగా ఎరువుల విక్రయాలు జరపాలని, అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ తప్పక తీసుకురావాలని ఉరవకొండ ఏడిఏ ఎస్ సత్యనారాయణ సూచించారు. మండల పరిధిలోని అమృత ఏజెన్సీస్, జువారి ఫారం హబ్ ప్రైవేట్ ఎరువుల దుకాణాలను ఏడీఏ ఎస్ సత్యనారాయణ ఏవో హెచ్ పెన్నయ్యతో కలిసి ఆదివారం తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు యూరియా పంపిణీ విధానంపై రైతు సేవా కేంద్ర సిబ్బంది, ప్రైవేట్ డీలర్లకు ఏడిఏ అవసరమైన సూచనలు ఇచ్చారు. వివిధ పంటలకు యూరియా వినియోగంలో అందులో నత్రజని వినియోగ సామర్థ్యాన్ని పెంచటానికి వివిధ రూపాల ద్వారా జరిగే నష్టాన్ని తగ్గించడానికి అవసరమైన సూచనలు పాటించాలని అవగాహన కల్పించారు. ప్రతి ఐదు కిలోల యూరియాకు ఒక కిలో వేప పిండి కలిపి వాడితే నీటిలో కరిగే శాతం తగ్గి నత్రజని ఎక్కువ కాలం పంటలకు అందడమే కాకుండా వేప పిండి వల్ల చీడపీడల ఉధృతి తగ్గుతుందని గుర్తు చేశారు. యూరియా వేసే ముందు పొలంలో నీటిని తొలగించి బురద పదునులో వేయడం వల్ల వినియోగం పెరుగుతుందని, యూరియా వాడకం తగ్గించడానికి పచ్చి రొట్ట ఎరువులైన జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటివి పంట కాలానికి ముందే వేసుకుని 50శాతం పూత దశలో పొలంలో కలయ దున్నడం వలన నత్రజని పోషకం అధిక స్థాయిలో అందుతుందన్నారు. రైతులు జీవన ఎరువులు వాడకాన్ని అలవాటు చేసుకోవాలని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎరువుల చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏడిఏ ఎస్ సత్యనారాయణ దుకాణదారులను హెచ్చరించారు.

## కృష్ణా జలాలతో భైరవాణితిప్ప ప్రాజెక్ట్ నింపుతాం

›› మొదటి పేజీ తరువాయి

తీసుకురావడానికి మార్గం సుగుమమైందన్నారు. జీడిపల్లి నుంచి బిటి పి వరకు కాలువ నిర్మాణం పనులు ఇటీవలే ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే కాలవ వివరించారు. బీటీపీలో కృష్ణా జలాలను చూడాలన్న స్థానిక రైతుల కోరిక ప్రస్తుత ప్రభుత్వ పాలననే తీరబోతుందని హర్షం వ్యక్తం చేశారు.

మారుతున్న ప్రజల ఆహార అలవాట్లకు అనుగుణంగా పంటల సాగు చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**సూపర్ సిక్స్ బిసూపర్ హిట్ సభను జయప్రదం చేద్దాం కదలి రండి.**

అనంతపురంలో ఈనెల 10వ తేదీన భారీ ఎత్తున చేపట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయటానికి తరలిరావాలని టిడిపి నేతలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గుమ్మగట్ట మండలం బిటిపి గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులు కొనిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయడానికి ప్రతి



ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని గుర్తు చేశారు. 10వ తేదీ ఉదయం 10 గంటలకు బస్సులు, వాహనాలు నిర్దేశించిన ప్రాంతాల నుంచి అనంతపురంలోని సభాస్థలికి బయలు దేరుతాయని ఎమ్మెల్యే కాలవ వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు, ఇతర నేతల ప్రసంగాలను శ్రద్ధగా వినాలని సూచించారు. సభ అనంతరం నిర్దేశించిన వాహనాల్లో తిరిగి క్షేమంగా గమ్యస్థానం చేరుకోవాలని తెలియజేశారు.

క్లస్టర్ సనన్న మాట్లాడుతూ దేవుని రూపంలో వచ్చినటువంటి కాలవ శ్రీనివాసులు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని అని అన్నారు. మండల కన్వీనర్ కురుబ గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న, బేలోడు యువ నాయకుడు సంజీవ, పై దొడ్డి నాగరాజు, సదాశివ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, కాలవ బిటిపి ప్రాజెక్ట్ కాల్వ చైర్మన్ నాగరాజు, రామాంజనేయులు, గోనబావి యువ నాయకుడు రమేష్ గుమ్మగట్ట సర్పంచ్ కేకే వీరాపురం సర్పంచ్ నాగరాజు, ఏఈ హరీష్ విజయలక్ష్మి, కే పి కుంట రామాదు నీరుగంటి లావణ్య,గోనబావి కాంట్రాక్టర్ దుర్గేష్, బి టి పి క్రిష్టప్ప, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్యాలయాలు..!

›› మొదటి పేజీ తరువాయి

ప్రతి పనికీ ఒక రేటు నిర్ణయించి మరీ వసూళ్లకు పాల్పడుతున్నారు.

అడిగినంత ఇవ్వకపోతే దరఖాస్తుదారులను నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ అధికారులు తిప్పుకుంటున్నారు. చివరికి ఎంతో కొంత ముట్టజెప్పిన తరువాత కానీ ఆ పని చేయడం లేదు. రెవెన్యూ కార్యాలయంలో కొందరు మధ్య దళారులను ఏర్పాటు చేసుకొని అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. పాసు పుస్తకాలు చేతికందక రైతులు బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం పొందలేక పోతున్నారు. రైతులు స్వయంగా అధికారులను కలిసి పనులు చేయించుకోలేక మధ్యవర్తులను ఆశ్రయిస్తున్నారు. తహశీల్దారు కార్యాలయాల్లో వందల సంఖ్యలో పట్టాదారు పాసు పుస్తకాల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయంటే అధికారుల పనితీరు ఇట్టే అర్థమవుతుంది. ఈ-పట్టాదారు పాసు పుస్తకాలు, టైటిల్ డీడ్లు, మ్యూటేషన్లు, జనన ధృవీకరణ పత్రాలు తదితర సేవల్లో అందినకాడికి వెనకేసుకుంటున్నారు.

**పాసు పుస్తకాల కోసం రైతుల అవస్థలు :**

తాడిపత్రి మండలానికి చెందిన ఓ రైతు వారసత్వంగా వచ్చిన భూమిని పట్టాదారు పాసుపుస్తకం పొందేందుకు నాలుగు నెలలుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాడు. వారు అడిగినంత ఇచ్చేందుకు అతడు ముందుకు రాకపోవడంతో రోజుకొక మాటతో అధికారులు తిప్పుకుంటున్నారే కానీ పని చేయడం లేదు. ఇలా పదుల సంఖ్యలో రైతులు పాసు పుస్తకాల కోసం అవస్థలు పడుతున్నారు. ఆన్లైన్లో చేసుకున్న దరఖాస్తు రెవెన్యూ కార్యాలయానికి వచ్చినా కనీసం రూ.10 వేలు ముట్ట జెప్పనిదే పనిచేయడం లేదని పలువురు బాధితులు వాపోతున్నారు. తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని అన్ని తహశీల్దారు కార్యాలయాల్లో చేయి తడపనిదే పాసు పుస్తకాలు ఇవ్వడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. డబ్బుల కోసం అధికారులే అడంగల్ లో పేర్లు మార్పులు, చేర్పులను తప్పుగా నమోదు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. పట్టాదారు పాసు పుస్తకాల కోసం రూ.3 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం. పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను ఆన్లైన్లోకి ఎక్కించి ఈ - పాసు పుస్తకం ఇవ్వడానికి లక్షల రూపాయలు ముట్టజెప్పాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు.

**పని కావాలంటే ప్రత్యేక పన్ను కట్టాల్సిందే:**

తాడిపత్రి నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో ప్రజలకు ఏ పని కావాలన్నా రెవెన్యూ సిబ్బందికి ప్రత్యేక పన్ను కట్టాల్సిందే. పాసు పుస్తకం, 1బీ అడంగల్ కు రూ.5 వేలు చెల్లించాలని బాధితులు అంటున్నారు. జనన మరణ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాల కోసం రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు, రేషన్ కార్డుల్లో పేర్ల నమోదుకు రూ.3 వేలు పైచిలుకే వీఆర్వోలు దళారుల ద్వారా వసూలు చేస్తున్నారు. పాసు పుస్తకాలు, కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాల కోసం వీఆర్వోల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందంటున్నారు. పొలం ధరను బట్టి పాసు పుస్తకానికి రూ.4 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నారు. సర్వే కొలతకు ఎకరానికి రూ.3 వేలు వసూలు చేస్తున్నారు. గ్రావెల్ తవ్వకాలు తదితరాల్లోనూ అవినీతిమయంగా మారిందని అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తహశీల్దారు కార్యాలయాల్లో చోటు చేసుకున్న అవినీతి, అక్రమాలపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సూపర్ సిక్స్.. సూపర్ హిట్ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

### గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అనంత జిల్లా కేంద్రంలో జరుగు సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను విజయవంతం చేద్దామని గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ పిలుపునిచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని మూడు మండలాలు పామిడి, గుత్తి, గుంతకల్లు వీర మహిళలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక దాదాపు అమలు చేయడంలో విజయం సాధించిన సందర్భంగా ఈ నెల 10 వ తేదీ జిల్లా కేంద్రంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభలో ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు మొదటి సారి డిప్యూటీ సీఎం హోదాలో అనంతపురం జిల్లాకు విచ్చేస్తున్న జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల శాసన సభ్యులు, జనసేన, ఎన్డీఏ శ్రేణులు పాల్గొంటారని, జనసేన నాయకులూ, వీర మహిళలు, జనసైనికులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## "అన్నదాత పోరు" పోస్టర్లు ఆవిష్కరణ



కనేకల్లు, మేజర్ న్యూస్ : రైతన్నలకు తోడుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన చేపట్టనున్న అన్నదాత పోరుకు సంబంధించి పోస్టర్లను మెట్టు క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించినట్లు కనేకల్ వైసీపీ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రైతుల కష్టాలు వర్ణనాతీం అన్నారు. గత ఏడాది అతివృష్టి, అనావృష్టితో నష్టపోయారు. జిల్లాలో గత ఖరీఫ్, రబీలో వర్షాభావ పరిస్థితులతో పంటలన్నీ దెబ్బతిన్నాయి. పెట్టుబడి కూడా తిరిగిరాలేదన్నారు. ప్రభుత్వం ఆదుకోలేదు, ఈ ఏడాది ప్రకృతి కరుణ లేదు, ప్రభుత్వ సహకారం లేదు. ఫలితంగా రైతులు రోడ్డెక్కే పరిస్థితి వచ్చిందని అన్నారు. గత ఏడాది కంటే ఎక్కువ యూరియా పంపించామని చెబుతున్నా ఇంకా యూరియా కొరత వేధిస్తోంది. యూరియా కోసం ఎక్కడ చూసినా రైతులు బారులు తీరుతున్నారు. రైతు సమస్యలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం ఈ నెల 9న తేదీన కళ్యాణదుర్గం వాల్మీకి సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే కార్యకర్తలు, అభిమానులు, ఇతర ముఖ్య నాయకులు, ప్రజాపతులు ర్యాలీల్లో పెద్ద ఎత్తున రైతులు పాల్గొనాలని రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి పిలుపు నిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, బిసి విభాగ అధ్యక్షులు రచ్చ మర్రి హల్లి నాగరాజు, ఆదిసద్దురు చంద్రశేఖర్ రెడ్డి, ఎంద్రా కాయల వంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.





### శిధిలావస్థలో ఋషింగమయ్య స్వామి

# పురాతన ఆశ్రమం...!

**ఆశ్రమం మరమ్మతు పనులు చేపట్టి పురాతన కట్టడాలు నిలపండి...!**

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమలకు పేరు రావడానికి ముఖ్య కారకుడు ఆ ఋష్యశృంగ మహాముని ఆయన పేరుమీద పూర్వంలో ఋష్యశృంగ మహామునిమల నే నేటి శింగనమల అనీ చెబుతుంటారు. అలాంటి శింగనమల గ్రామంలో ఋషింగమయ్య స్వామి సంచరించిన ప్రదేశం ఆయన భక్తాదుల కోసం నిర్మించిన శ్రీ ఋషింగమయ్య స్వామి ఓంనమఃశివాయ ఆశ్రమం ఇప్పుడు శిధిలావస్థకు చేరుకుంది. ఏంతో విశాలమైన గదులతో చాలా విస్తీర్ణంతో శ్రీఋషింగమయ్య స్వామి, ఓంనమఃశివాయ, ఆంజనేయ స్వామి విగ్రహాలతో పాటు పురాతనమైన నాగులకట్ట ఈ ప్రదేశంలో వుండేవి. అయితే అవి శిధిలాల కింద ఏక్కడ వున్నాయో తెలియని పరిస్థితి ఏర్పడింది. అయితే ఏది ఏమైనా ఋషింగమయ్య స్వామి విగ్రహం వున్న సత్రం ఏ మాత్రం చెక్కు చెదరలేదని భక్తాదులు తెలియజేస్తున్నారు. మరీ ముఖ్యంగా ఋషింగమయ్య స్వామి రాతి విగ్రహం దుండుగులు పగులగొట్టిన ఆయన రూపం మాత్రం చెక్కుచె దరలేదు. శింగనమల మండల కేంద్రంలోని హైస్కూల్ ఏదురుగా ప్రధాన రహదారి ప్రక్కనే శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి వారి భక్తాదులు గ్రామ ప్రజలు సేదతీరే ఓంనమఃశివాయ ఆశ్రమం వుంది. అధికారులు,ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఆశ్రమం మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఆశ్రమంను పునరుద్ధరిస్తే ఏంతో ఉపయోగకరంగా వుంటుందని స్వామివారి భక్తాదులు,పలువురు గ్రామస్థులు కోరుతున్నారు. గతంలో ఇక్కడ శ్రీ ఋషింగమయ్య స్వామి కొండపైకి వెళ్ళలేని వారు ఈ ఆశ్రమంలో నిద్రించే వారని పెద్దలు చెబుతున్నారు. ఇప్పుడు ఈ ప్రదేశంలో పందులు సంచరించడంతో పాటు గ్రామ ప్రజలు కొందరు కాలకృత్యాలు తీర్చుకునే ప్రదేశంగా మారిందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అశ్రమంను శుభ్రం చేయించి భక్తాదులకు అనుగుణంగా తీసుక రావాలని పలువురు కోరుతున్నారు.

# గో బ్యాక్..!

▸▸ మొదటి పేజీ తరువాయి

తాడిపత్రి పట్టణంలో జరిగిన అల్లర్లు, ఘర్షణల దృష్ట్యా ఆయన కొన్ని నెలలపాటు తాడిపత్రి పట్టణ బహిష్కరణకు గురయ్యారు. ఆ తర్వాత తిరిగి తాడిపత్రి పట్టణంలోకి ప్రవేశించాలని ఎన్నిసార్లు ప్రయత్నించినా మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి అడుగుపెడితే ఫ్యాక్షన్ మొదలవుతుందని, ప్రశాంతంగా ఉన్న తాడిపత్రి పట్టణంలో తిరిగి శాంతి భద్రతల సమస్య తలెత్తడమే కాకుండా జనజీవనానికి ఆటంకం ఏర్పడుతుందని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆయనను తాడిపత్రిలోకి అడుగుపెట్టనిచ్చేది లేదని టిడిపి శ్రేణులతో కలసి అడ్డుకుంటూ వచ్చారు. అయితే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన పట్టు విడవకుండా హైకోర్టుకు వెళ్లి తనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నారు. అయినప్పటికీ పోలీసులు డివిజన్ బెంచుకు వెళ్లి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి అడుగుపెడితే జరిగే పర్యవసనాల గురించి హైకోర్టుకు మొరపెట్టుకున్నారు. దీంతో తాడిపత్రిలోకి ప్రవేశించే విషయాన్ని కొంతకాలం వాయిదా వేసుకోవాలని హైకోర్టు తీర్పునిచ్చింది. ఇప్పటికే పలుమార్లు తాడిపత్రిలోకి అడుగుపెట్టేందుకు ప్రయత్నించి భంగపడిన పెద్దారెడ్డి తన పట్టు విడకుండా ఇటీవలే తిరిగి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడ ఆయనకు కొన్ని షరతులతో కూడిన అనుమతిలిస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. పరిమిత సంఖ్యలో వాహనాలను కలిగి, తాడిపత్రిలో తన నివాసంలో ఉన్న సమయంలో 60 మందికి మించి కార్యకర్తలు గాని ఇతరులు గాని ఉండకుండా చూడాలని నిబంధన విధించింది. ఈ తీర్పును అనుసరించి, నియమ నిబంధనలను పాటిస్తూ చట్టాన్ని, గౌరవిస్తూ, పోలీసులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా తాను గానీ తన అనుచరులు గానీ వైసీపీ పార్టీ శ్రేణుల నుంచి శాంతి ఎలాంటి భంగం వాటిల్లకుండా జవాబుదారీ తనం వహిస్తానని కేతిరెడ్డి పెద్దారెడ్డి జిల్లా ఎస్పీతో పాటు స్థానిక పోలీసులకు గట్టి భరోసా ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఉదయం పరిమిత సంఖ్యలోనే తన కాన్వాయ్ తో ఎట్టకేలకు తాడిపత్రిలో ప్రవేశించి తన నివాసానికి చేరుకున్నారు. తనను కలసిన వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలను పరామర్శిస్తూనే విలేకరుల సమావేశం కూడా నిర్వహించారు. ఈ సందర్భంలో ఈ నెల 10వ తేదీ తరువాత తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి పట్టణంలోకి ప్రవేశించే సమయంలో మాజీ ఎమ్మెల్యే, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి తాడిపత్రిలో లేరు. ఆయన చిన్నతనం నుంచి తనపై ఆప్యాయ తను కనబరిచిన బావ వృద్ధాప్యం కారణంగా అకాల మరణం చెందడంతో ఆయన స్థానికంగా లేరు. ఆ తర్వాత ఆయన తనకున్న సుప్రీంకోర్టు అనుమతులతో తిరిగి తాడిపత్రిలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తే అప్పటికి మరలా ఎన్ని అడ్డంకులు, అవాంతరాలు ఎదురైతే చెప్పేందుకు వీలు కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనా జరిగే పరిణామాల కోసం వేచి చూడాల్సిందే తప్ప ఎవరు ఏం చేయలేని పరిస్థితిని వారంటున్నారు.

# పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం...

▸▸ మొదటి పేజీ తరువాయి

నగరంలోని నడిబొడ్డున ఈ వ్యవహారం అత్యంత యథేచ్ఛగా సాగుతుంటే సంబంధిత వైద్య ఆరోగ్యశాఖలోని కీలక అధికార యంత్రాంగం ఏమి చేస్తోందంటూ తీవ్రమైన ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఘటనలు జరిగిన తరువాత తూతూ మంత్రంగా వాటిపై దాడులు చేయడం అనంతరం వాటి వ్యవహారాన్ని పూర్తిగా గాలికి వదిలేయడంతో జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా జిల్లా కేంద్రంలో కాకుండా మారుమూల ప్రాంతాలలో జరగాల్సిన ఘటనలు తరచుగా జిల్లా కేంద్రంలో అది నగరం నడిబొడ్డున సాగుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఎందుకీ ఉదాసీనత..** నగరంలోని రామచంద్ర నగర్ కేంద్రంగా గత నెలలో ఓ గర్భిణి ప్రాణాన్ని బలిగొన్న ఘటన మరువకముందే ఓ అమాయకురాలైన అభాగ్యురాలి నిండు ప్రాణం గాలిలో కలిసిపోయింది. నగరం నడిబొడ్డున ఈ వ్యవహారం అత్యంత చాకచక్యంగా కొనసాగుతున్న కనీసం దీనిపై సమాచారం కూడా లేకుండా తంతు జరుగుతోందా అనే అనుమానాలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారుల ప్రమేయంతోనే మొత్తం వ్యవహారాన్ని నడుపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు దాడులు జరపకపోవడం, సంబంధిత వ్యవహారాలు యథేచ్ఛగా సాగుతున్న వాటిపై ఉధాశీనతగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఇలాంటి వ్యవహారాలు రోజురోజుకు శృతి మించి పోతున్నాయని విమర్శిస్తున్నారు.

**చట్టం కేవలం కాగితాలకే పరిమితం :** నగరంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులలో ఇక్కడ ఎలాంటి లింగ నిర్ధారణ చేయడం జరగదని కేవలం ఆ వ్యవహారం వాల్ పోస్టర్లకు మాత్రమే పరిమితం అవుతోందని తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు నిఘాను పెట్టి ఇలాంటి వ్యవహారాలను అరికట్టాల్సిన సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తుండడంతో రోజురోజుకు ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటున్నాయని విమర్శిస్తున్నారు. మామూళ్లతోనే సరిపెడుతున్నారంటూ విమర్శిస్తున్నారు. నగరం నడిబొడ్డున సాగుతున్న ఈ వ్యవహారంపై గట్టి నిఘా పెట్టాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు.

## అన్నదాత పోరుబాటకు పెద్ద ఎత్తున తరలిరండి

**వైకాపా రైతు విభాగం నియోజకవర్గ అధ్యక్షులు మోపిడి సర్పంచ్ సిద్ధార్థ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే, ఉరవకొండ ఇన్చార్జి వై విశ్వేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో రేపు (మంగళవారం) గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే అన్నదాత పోరుబాటు కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీ వ్యవసాయ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు సిద్ధార్థ, మాజీ ఎంపీపీ లు వెలిగొండ నరసింహులు, కరణం పుష్పావతి, నాయకులు వీరన్న, ఈడిగ ప్రసాద్, బసవరాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక వైకాపా పార్టీ కార్యాలయంలో మోపిడి సర్పంచ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో నాయకులు అన్నదాత పోరుబాట పోస్టర్లను విడుదల చేశారు. మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సమస్యలపై ఆర్డీవోకు వినతి అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రైతులకు అందాల్సిన యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలించి సొమ్ము చేసుకుంటున్నా వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. అన్నదాత సుఖీభవ ఇంతవరకు జమ కాకపోవడంతో ఎంతో మంది రైతులు నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మూలగిరిపల్లి ఓబన్న, ఎం అశోక్ కుమార్, ఎంపీటీసీ ఈశ్వర్, వేమన్న, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు అసెంబ్లీ అనంతపురం అర్బన్ పరిశీలకులుగా బోయ తిప్పేస్వామి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన బోయ తిప్పేస్వామిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యాలయం నుండి బోయ తిప్పే స్వామి ని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా గతంలో అనుకున్నారు. పార్టీ అధిష్టానం మరికొన్ని బాధ్యతలు కూడా అప్పగించారు. అనంతపురం అర్బన్, గుంతకల్ అసెంబ్లీ స్థానాలకు పరిశీలకులుగా పార్టీ అధిష్టానం బాధ్యతలు బోయ తిప్పే స్వామికి ఆదివారం ప్రకటించారు. ఈ సందర్భంగా బోయ తిప్పేస్వామి మాట్లాడుతూ గతంలో రాష్ట్ర కార్యదర్శిగా నన్ను నియమించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, అనంతపురం జిల్లా వైయస్సార్ పార్టీ అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డికి, కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మాజీ పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం నాపై నమ్మకం ఉంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, అనంతపురం అర్బన్ గుంతకల్ పార్లమెంట్ అసెంబ్లీ స్థానాల పరిశీకులగా నియమించారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంతమైన పని చేస్తానని బోయ తిప్పేస్వామి పేర్కొన్నారు.

## పెన్నహోబిలం దేవాలయం మూసివేత



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పెన్నహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని సంపూర్ణ చంద్రగ్రహణం పురస్కరించుకొని ఆదివారం మధ్యాహ్నం మూసివేశారు. ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, అర్చకులు ఎం బాలాజీ చార్యుల పర్యవేక్షణలో దేవాలయాన్ని మూసివేసినట్లు సి ఎన్ తిరుమలరెడ్డి తెలిపారు. నేడు ( సోమవారం ) శ్రీవారికి సుప్రభాత సేవ, పుణ్యాహవాచనం, ఆలయ సంప్రోక్షణ, తదుపరి భక్తులకు ఉదయం 6గంటల నుంచి లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనం యధావిధిగా కొనసాగుతుందని ఈవో సి ఎన్ తిరుమల రెడ్డి తెలిపారు.

## కసాపురం ఆంజనేయ స్వామి ఆలయం మూసివేత




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయాన్ని ఆదివారం రాత్రి చంద్రగ్రహణం కారణంగా మూసివేస్తున్నట్లు ఈఓ ఏం విజయరాజు తెలిపారు. సోమవారం తెల్లవారుజామున 4:30 గంటలకు ఆలయాన్ని సంప్రోక్షణ చేస్తామన్నారు. ఉదయం 6 గంటలకు స్వామివారికి నిత్య అభిషేకం, ఆరాధన పూర్తయ్యాక భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నారు.

## చంద్రబాబు సభ పనులు వేగవంతంగా చేయిస్తున్న ధర్మ తేజ

**ఎమ్మెల్యే మామ ఆదేశాలతో అల్లుడు ధర్మతేజ బిజీ**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మామ ఆదేశాలు మేరకు అల్లుడు దేవినేని, ధర్మతేజ పనులును శనివారం అనంతపురం పట్టణంలో ఆయన దగ్గరుండి చేస్తున్నారు. ఈ నెల 10న అనంతపురంలో చంద్రబాబు సభ వేదికను పరిశీలించి విజయవంతం చేయడానికి వేగవంతంగా పనులను చేయించడంలో ధర్మ తేజ బిజీ బిజీగా ఉన్నారు. అనంతపురం నగరం శ్రీనగర్ కాలనీలో జిఎంఆర్ గ్రౌండ్స్ లో రాష్ట్రంలో మొట్టమొదటి విజయోత్సవ సభ సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ వేదిక కార్యక్రమం నిర్వహించ తలపెట్టిన విషయం విదితమే. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నూతన జీఎస్టీ విధానంతో..

### నిరుపేదల కొనుగోలు శక్తి పెరగడానికి మరింత ఊతం

# జిల్లా వాసులకు ఊరట

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు భారీ ఊరట కల్పించేందుకు జీఎస్టీ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. 12, 28 శాతం స్లాబులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ లపై జిఎస్టి రద్దు చేస్తున్నట్లు తెలిపింది. పాలు బ్రెడ్ రోటి వంటి వాటిపై పన్నులను తొలగింపు, 5, 18 శాతం స్లాబులు మాత్రమే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈనెల 22 నుంచి ఈ కొత్త నిర్ణయాలు అమల్లోకి వస్తాయని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. నూతనంగా ఏర్పడిన సత్య సయి జిల్లా లాంటి జిల్లాలకు ఈ స్లాబ్ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆర్థిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### 12, 18 శాతం గల జిఎస్టి స్లాబులు తొలగించిన కేంద్రం...

దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 12, 18 శాతం జిఎస్టి స్లాబులు ఇక ఉండవని, కేవలం 5 ,18 శాతం జీఎస్టీ స్లాబులు మాత్రమే కొనసాగుతాయని కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది. వీటివల్ల సామాన్యులు మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే చాలా వస్తువులను 5 శాతం పన్ను స్లాబ్ పరిధిలోకి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. 5 శాతం పన్ను స్లాబ్ లోకి వచ్చిన వస్తువులు ఆయిల్, టాయిలెట్ సబ్బులు, సబ్బులు, షాంపూలు, టూత్ బ్రష్ లు, టూత్ పేస్టులు, సైకిళ్లు, టేబుల్ లు, కిచెన్ వస్తువులు ఇతర గృహావసర వస్తువులు ఇప్పటివరకు 12, 18, 28 శాతం స్లాబ్ ల నుంచి 5 శాతం స్లాబు లోకి తీసుకువచ్చినట్లు ప్రకటించారు. 5 శాతం పన్ను స్లాబ్ నుంచి జిఎస్టి రద్దు చేసిన వస్తువులు ఇప్పటివరకు 5 శాతం పన్ను స్లాబ్ లో ఉన్న కొన్ని వస్తువులపై పూర్తిగా జీఎస్టీ ఎత్తివేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పాలు, పన్నీరు బ్రెడ్డులపై పన్నును సున్నాకు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు.

### వైద్య, వ్యవసాయ రంగానికి భారీ ఊరట...

వైద్య వ్యవసాయ రంగాలపై ఆధారపడిన వారికి భారీ ఊరట కేంద్రం కల్పించింది. ఆరోగ్య జీవిత బీమా లపై ఇప్పటివరకు ఉన్న జీఎస్టీ ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. క్యాన్సర్ మందులపై ఉన్న జీఎస్టీని తొలగించారు. 12 18 శాతం నుంచి 5 శాతం స్లాబులోకి చాలా రకాల తిను బండారాలను తీసుకువచ్చారు. 28 శాతం నుంచి 18% స్లాబ్ లోకి వచ్చిన వస్తువులు ఏసి అన్ని రకాల టీవీల పైనుంచి 28% నుంచి 18 శాతానికి తగ్గించారు.

### ఊపందుకొనున్న ఇళ్ల నిర్మాణాలు...

సత్యసాయి జిల్లాలో గడిచిన సంవత్సరం కాలంలో నూతనంగా వ్యాపారాలు జరగకపోవడం ఆశించిన స్థాయిలో గృహ నిర్మాణాలు జరగకపోవడంతో ప్రత్యక్షంగా పరోక్షంగా అన్ని వర్గాల ప్రజలపై ఈ భారం పడింది. దీంతో పేద మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి పూర్తి క్షీణించింది. అమెరికా విధించిన ఆంక్షలు నేపథ్యంలో దేశంలో నిరుపేద మధ్య తరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి పెంపొందించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ స్లాబుల తగ్గింపు అద్భుతమైన ఫలితాలను ఇస్తుందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల నిర్వహించిన 56వ జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో సంచల నిర్ణయాలు తీసుకున్నారు. ఇప్పటివరకు 4 స్లాబులలో 2 స్లాబ్ లను తొలగిస్తున్నట్లు ప్రకటించారు.

### సిగరెట్లు పాన్ మసాలా పై 40 శాతం జీఎస్టీ

పాన్ మసాలాలు, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులు, గుట్కాలపై 40 శాతం జీఎస్టీ విధించిన స్పష్టం చేశారు. గత కొంతకాలంగా సత్యసాయి జిల్లాలో వ్యాపారాలు నిర్వహిస్తున్న పాలు వ్యాపార సంస్థలు సైతం ఆశించిన స్థాయిలో వ్యాపారాలు లేక తీవ్ర నిరాశకులోనయ్యారు. ప్రధాన వీధులలో అనేక వ్యాపార కూడాలలో షాపులు ఖాళీగా ఉండటం టులెట్ బోర్డులు విరివిగా కనిపించడం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో అటు వ్యవసాయ రంగం నిర్మాణరంగం రియల్ ఎస్టేట్ రంగం ఊపొందుకుంటుందని నిరుపేదలు, మధ్యతరగతి ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందన్న ఆశాభావాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ప్రత్యక్షంగా పరోక్షంగా రోజువారి జీవితంలోనీ అన్ని రంగాల వ్యాపారస్తులకు ఊరట నిస్తుందని జిల్లా వ్యాపితంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కార్లు, వాషింగ్ మిషన్ల మరింత సరసం...

ఏసీలు అన్ని రకాల టీవీల పైనుంచి 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించారు. డిష్, వాషింగ్ మెషిన్లు, చిన్న కార్లు, 350 సీసీ కంటే తక్కువ సామర్థ్యం ఉన్న బైకులు, 18 శాతం స్లాబు లోకి తీసుకొచ్చారు. సిమెంట్ పై ఇప్పటివరకు ఉన్న 20న శాతం జీఎస్టీని 18 % తగ్గించారు. దీంతో ఆయా వస్తువుల ధరలు తగ్గనున్నాయి.

## అధినాయకుడు రాకకు అన్ని ఏర్పాట్లు చేస్తున్న ఎమ్మెల్యే అలిమినేని







**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుకి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**సీఎం చంద్రబాబు ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు**

**ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆధ్వర్యంలో సీఎం ప్రోగ్రాంకు భారీ ఏర్పాట్లు**

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, చంద్రబాబు నాయుడు ఈ నెల 10వ తేదీ సూపర్ సిక్స్ సూపర్ హిట్, భారీ బహిరంగ సభ ఏర్పాట్లను, తన పార్టీ అధినాయకుడు రాకకు అన్ని ఏర్పాట్లను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబు పర్యవేక్షణలో శర వేగంగా పనులను ఏర్పాటు చేస్తున్నారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్‌కు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. ఈ నెల 10వ తేదీ జరగనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభ కోసం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు గత 16 రోజుల నుండి అహర్నిశలు శ్రమిస్తూ, అధినేత రాకకు సర్వం తానై, పూర్తిస్థాయిలో భారీ బహిరంగ సభ, సీఎం లాండింగ్, తదితర ఏర్పాట్లను పనులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు వారి బృందం గత 16 రోజుల నుండి అన్ని ఏర్పాట్లను దగ్గరుండి చూసుకుంటున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అనంతపూర్ భారీ బహిరంగ సభకు రాకతో రాష్ట్ర మంత్రులు గత రెండు రోజుల నుండి ఏర్పాట్లను పరిశీలించగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పూర్తిస్థాయిలో ఏర్పాట్లను పూర్తి చేశారని మంత్రులు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి అధిపతి రాకకు అన్నీ తానై చూసుకోవడం జిల్లా అధిష్టానం పార్టీ అధిష్టానం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్రబాబుకు ప్రశంసాలు కురిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా అధికార యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షుడికి దగ్గరుండి సభా వేదిక ఏర్పాట్లను చూపించిన ఎమ్మెల్యే అమిలినేని

### సూపర్ సిక్స్, సూపర్ హిట్ సభ వేదిక వద్ద గ్యాలరీలు, వేదిక ఏర్పాట్లను చూసి సంతోషం వ్యక్తం చేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్** : అనంతపురం నగరం శ్రీనగర్ కాలనీ జీఎమ్ఆర్ గ్రౌండ్స్ లో రాష్ట్రంలో మొట్టమొదటి విజయోత్సవ సభ సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభ కోసం ఏర్పాటు చేసిన వేదిక, కార్యకర్తల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలు, విఐపీ గ్యాలరీలు, అధికారుల గ్యాలరీలు, సభా వేదిక వద్దకు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వచ్చే మార్గం, అధికారులు వచ్చే మార్గం, కూటమి పార్టీ నాయకులు వచ్చే మార్గాలను దగ్గరుండి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ కి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చూపించారు. సూపర్ సిక్స్, సూపర్ హిట్ సభ కోసం అహర్నిశలు పనిచేసి ఇంతటి వేదిక, ప్రజల కోసం చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని ఎస్సార్సీ సంస్థకు అభినందనలు తెలిపారు.

## వేదవతి నది పై కాజ్వే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడండి

### గుంతలతో నిండిన రహదారి



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కనేకల్ నుండి మాల్యం మీదగా ఉరవకొండ పోయే దారి వేదావతి నదిపై కాజ్వే నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు. చినుకు పడిందంటే చాలు పెద్ద వాన వస్తే చాలు ఈ దారి అంతా గుంతలతో నిండిపోయి వర్షపు నీటితో నిండిపోయి అతలాకుతలమవుతున్నది. ఈ దారి కొద్ది పాటి చినుకులకు తడిసిపోయి దారి అంతా బురదమయంగా మారిపోతుంది. రాయదుర్గం నుండి ఉరవకొండకు వెళ్ళుటకు ఈ దారి ఒకటే, ఈ దారిలో కనేకల్ గ్రామం దాటగానే వేదవతి హగిరి దగ్గర ఉన్న డేసెట్ కాలువ దగ్గర ఈ తారు రోడ్డు నందు అంత గుంతల మయం, ఈ దారి నందు బస్సులు ట్రాక్టర్లు వాహనాలు టిప్పర్లు పెద్ద పెద్ద బండ్లు కూడా ఈ దారి మీద వెళ్లవలసింది. ఈ దారిలో ఏదైనా బస్సు గానీ లారీ గాని ఈ గొంతులో చిక్కుకున్నదంటే ఇంకా అంతే సంగతులు ఏ వాహనం కూడా పోయేదానికి దారి ఉండదు అటువంటి దారి ఇది. అలాంటిది దారిలో కనేకల్ దాటగానే హగిరి వేదాతి వరకు ఇదే గుంతలమయంతో దారి పొడుగునా అవస్థలు పడుతూ బిక్కుబిక్కుమంటూ పోతున్న వస్తున్న ప్రజలు అరచేతుల పెట్టుకుని ప్రాణాలు నడుపుతున్న డ్రైవర్లు ఇకనైనా అధికారులు స్పందించి ఆ దారికి మోచ మార్గం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రజల మనిషి ఎమ్మెల్యే కందికుంట..

- ద లీడర్ అంటూ ప్రజల మన్ననలు పొందుతున్న ఎమ్మెల్యే
- నిరంతర ప్రజా సేవలో ఎమ్మెల్యే కందికుంట
- కదిరి నియోజకవర్గంపై ఎమ్మెల్యే చెరగనిముద్ర
- కదిరి ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమని ఎన్నోసార్లు ప్రకటించిన ఎమ్మెల్యే
- ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి 'మన ఇంటికి.. మన ఎమ్మెల్యే' కార్యక్రమం
- ఎన్నికలకు మునుపు ఇచ్చిన హామీలు అమలు చేసిన ఎమ్మెల్యే



**కదిరి, మేజర్‌న్యూస్ :** రెండు దశాబ్దాలకుపైగా కదిరి నియోజకవర్గ ప్రజల జనహృదయ నేతగా.. ప్రజల మనిషిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కీర్తింపబడుతున్నారు. కదిరి ఎమ్మెల్యేగా నిరంతరం ప్రజా సేవలో ఉంటూ..ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చేస్తున్న కృషిని చూసి ప్రజల మనిషిగా ఎమ్మెల్యేను నియోజకవర్గ ప్రజలు కీర్తిస్తున్నారు. కదిరి నియోజకవర్గం అంటే ఎమ్మెల్యే కందికుంటకు ప్రాణమని.. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే తన లక్ష్యమని ఇప్పటికే ఎమ్మెల్యే చాలా సార్లు చెప్పిన సందర్భాలున్నాయి. కదిరి నియోజకవర్గ ప్రజల వద్దకు ఎలాంటి సెక్యూరిటీ (గన్‌మెన్ల) లేకుండా నేరుగా వెళ్లి వారి సాదక బాధలు, ఇబ్బందులను విని వెంటనే పరిష్కారంకు కృషి చేసే తెగింపు కలిగినవున్న నాయకుడు ఎమ్మెల్యే కందికుంటనే. గత వైపీసీ పాలనలో కదిరి నియోజకవర్గంలో అవినీతి అడ్డాగా మారగా.. ఎమ్మెల్యేగా బాధ్యతలను చేపట్టినప్పటి అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలను ప్రక్షాళన చేశారు. వైసీపీ హయాంలో మున్సిపల్ కార్యాలయంలో అవినీతికి అడ్డాగా మారిందని, వాపోయిన విధానం ఉండగా..ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మున్సిపాల్టీని ప్రక్షాళన చేసి.. సామాన్య ప్రజలు సైతం కార్యాలయంలోకి నేరుగా వెళ్లి పనులు చేసుకొనేలా చేసి కదిరి పట్టణ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అలాగే కదిరి పట్టణ సమీపంలో గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడం జరిగింది. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా వేసిన పునాదులను తొలగించి.. ప్రభుత్వ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట



హంద్రీనీవా కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

భూములు అంటే ప్రజల ఆస్తి అని.. ప్రభుత్వ భూములను ఎమ్మెల్యే కాపాడడం జరిగింది. అందుకే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్‌పై కదిరి ప్రజలు ఎనలేని అభిమానం చూపడంతో పాటు.. మా లీడర్.. మా ఎమ్మెల్యే కందికుంట అంటూ ప్రజలు కీర్తిస్తున్నారు.

### 'మన ఇంటికి.. మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

తాను ఎమ్మెల్యేగా ఏడాది పాలనపూర్తి చేసుకోవడంతో పాటు గ్రామాల ప్రజల సమస్యలను తెలుసుకొని, వారి సమస్యల పరిష్కారంకోసం రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా 'మన ఇంటికి..మన ఎమ్మెల్యే' కార్యక్రమానికి ఎమ్మెల్యేకందికుంట వెంకటప్రసాద్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా వారంలో మూడు రోజుల పాటు గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే కందికుంట శ్రీకారం చుట్టడంతో ప్రజలకు మరింత దగ్గరయ్యారు. ఇప్పటికే నియోజకవర్గంలోని మండలాల తో పాటు కదిరి మున్సిపాల్టీలో సైతం ఈ కార్యక్రమాన్ని కొనసాగించి పలు సమస్యలను ఎమ్మెల్యే అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ముఖ్యంగా ఫించన్లు, రేషన్‌కార్డు, ఇల్లు మంజూరు చేయాలని, తమ గ్రామంలో సీసీ రోడ్లు వేయాలని ఎమ్మెల్యేకు ప్రజలు విన్నవించారు. ప్రజల నుంచి పిర్యాదులపై ఎమ్మెల్యే పరిష్కారం చూపడం జరిగింది.

**ఇచ్చిన హామీలను అమలు చేసిన ఎమ్మెల్యే :**

గత ఎన్నికల సమయంలో కదిరి ప్రజలకు హామీలు ఇవ్వగా.. ఏడాదిలోనే ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హామీలు అమలు చేసి ప్రజలు మన్ననలు సైతం పొందడం జరిగింది. ముఖ్యంగా కదిరి-రాయచోటి రోడ్డు ప్రయాణం అంటే నంబులపూలకుంట, గాండ్లపెంట మండలాల ప్రజలకు, వానహదారులకు నరకకూపంగా మారింది. ఎమ్మెల్యేగా కందికుంట వెంకటప్రసాద్ బాధ్యతలు చేపట్టిన వెంటనే మూడు నెలల్లోగానే రాయచోటి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చి.. ఆపై రోడ్డును నిర్మాణాన్ని పూర్తి చేయడం జరిగింది. దశాబ్దాలకు పైగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల ఇబ్బందులను ఎమ్మెల్యే కందికుంట తొలగింపజేశారు. నియోజకవర్గంలోని తలుపుల, నంబులపూలకుంట మండలాలకు హంద్రీనీవా నీటిని అందిస్తామని హామీ ఇచ్చి.. ఆ హామీని సైతం ఎమ్మెల్యే నెలవేర్చడం జరిగింది. గత ఏడాదినే తలుపుల మండలం లోని కొండారెడ్డి చెరువుకు హంద్రీనీవా జలాలను నింపారు. అలాగే నియోజకవర్గంలోని జల్‌జీవన్ మిషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీ కాలనీలకు రూ.26కోట్లు మంజూరు చేసి తాగునీటి సమస్య లేకుండా చేశారు. అలాగే కదిరి పట్టణానికి మణిహారంగా ఉన్న బైపాస్ రోడ్డును ఎమ్మెల్యే నిర్మింప చేసి, కదిరి× హిందూపురం బైపాస్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రతి హామీని అమలు చేయడంతో పాటు కదిరి అభివృద్ధికి, సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే కందికుంట కృషి చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్ మాట్లాడి..దాదాపుగా 500కోట్లపైగా నిధులు మంజూరు చేయించి, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిసింది.

### కదిరి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే కందికుంట..

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి నియోజకవర్గ అభివృద్ధితో పాటు పట్టణంలో వెలసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలనే ఆశయంతో ముందుకు సాగుతున్నారు. అందుకే కదిరి కేంద్రంగా ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలన్న లక్ష్యంతో... కదిరి పట్టణంతో పాటు తిమ్మమ్మమర్రిమాను, కటారుపల్లిలోని వేమన ఆలయం, లేపాక్షి వీరభద్రస్వామి ఆలయం, పుట్టపర్తి సత్యసాయి బాబా ఆలయం, తలుపుల మండలంలోని బట్రేపల్లి జలపాతం లను టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధి



కదిరి- రాయచోటి తారు రోడ్డు నిర్మాణ పనుల పరిశీలనలో ఎమ్మెల్యే కందికుంట

చేయడం కోసం కేంద్ర మంత్రులతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారాలోకేష్‌లకు ఎమ్మెల్యే కందికుంట విన్నవించారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు కేంద్ర ప్రభుత్వంతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులను మంజూరు చేయడం జరిగింది. కదిరి పట్టణంలో ఇప్పటికే రూ. 4కోట్లతో విద్యుత్ టవర్‌లను సైతం ఎమ్మెల్యే ఏర్పాటు చేయించారు. ఈ దఫా వినాయక చవితి పర్వదినం, వినాయక నిమజ్జనం శోభయాత్ర కారణంగా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగింది. దీంతో పట్టణ వాసులు వినాయక శోభాయాత్ర ప్రజలను తనివి తీరా వీక్షించారు. కేవలం 14 నెలల వ్యవధిలోనే కదిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేస్తున్న కృషి అమోఘం అంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేయడం జరుగుతోంది. కదిరి నియోజకవర్గంపై ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చెరగని ముద్ర వేసుకొంటున్నారని ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.



కదిరి బాలికల పాఠశాలలో విద్యార్థినులతో ఎమ్మెల్యే కందికుంట

## పంటల సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంది

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలో రైతులు సాగుచేసిన పంటల విస్తీర్ణానికి అనుగుణంగా జిల్లాలో తగినంతగా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ శనివారం ఒక ప్రాంతంలో తెలియజేశారు. ప్రస్తుతం జిల్లాలో 2478 మెట్రిక్ టన్నుల యూరియా రైతు సేవ కేంద్రాల్లోనూ, ప్రయివేటు వర్తకుల వద్దా సిద్దంగా ఉందని తెలిపారు. సోమవారం జిల్లాకు 270 మెట్రిక్ టన్నుల పిపిఎల్ కంపనీ కి సంబందించిన యూరియా ,601 మెట్రిక్ టన్నుల కోరోమండల్ యూరియా వస్తుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో యూరియా పంపిణీ పర్యవేక్షించుటకు తహసీల్దార్లు, రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులను, జిల్లా స్థాయిలోని వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. యూరియా పంపిణీ ప్రతి గ్రామములో కూడా గ్రామ స్థాయి కమిటీగా ఆర్‌ఎస్‌కే సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి, పోలీసు వారి ఆద్వర్యంలో పంపిణీకి పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. రైతాంగం అంతా కూడా అవసరమైనంత వరకే యూరియా ను తీసుకోవాలని తెలిపారు. యూరియా దొరకాదేమో అను ఆందోళన చెందనవసరం లేదన్నారు. యూరియా కొనుగోలు లో ఏవైనా సమస్యలు ఉన్నటు అయితే లేదా అధిక ధరల అమ్మకాలు కు సంబంధించిన ఫిర్యాదులు కొరకు జిల్లా కలెక్టరు వారి కార్యాలయములో కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8500292992 కు ఫోన్ చేసి సమస్యను తెలియజేయవచ్చునని తెలిపారు.

## రైతు పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**- సీనియర్ నాయకులు రేకులకుంట హనుమంతరాయప్ప**



మడకశిర రూరల్, న్యూస్: వైయస్ఆర్సీపీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ అదేవిధంగా నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో పెనుగొండ పట్టణంలో ని ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం జరగబోయే రైతు పోరుబాట కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులకు ఆయన సూచించారు.

## వెంకటాపురంలో విద్యుత్ శాఖ మంత్రిని కలిసిన జిల్లా విద్యుత్ శాఖ అధికారులు..



రామగిరి మేజర్ న్యూస్: ఆదివారం రామగిరి మండలంలోని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వెంకటాపురంలో మంత్రులు విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గుడిపాటి రవికుమార్ ను సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో సత్కరించి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖకు సంబంధించిన పలు విషయాలను గూర్చి మంత్రితో చర్చించారు. విద్యుత్ శాఖ మంత్రి గుడిపాటి రవికుమార్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సదుపాయాన్ని కల్పించాలని, దీనికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శివ రాములు, డివైఈఈ లక్ష్మీనారాయణ, రామగిరి లైన్మెన్ ముప్పాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ , సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఈనెల 10వ తేదిన అనంతపురం జిల్లా కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సూపర్ సిక్స్, సూపర్ హిట్, బహిరంగ సభ విజయవంతం చేయడానికి శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి యం శేఖర్ ఆదేశాలు ప్రకారం జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళడానికి సంసిద్ధం కావాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనను విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు బీజేపీ, టీడీపీ, జనసేనా కూటమిని అఖండ మెజారిటీతో అత్యధికంగా 164 సీట్లుతో కూటమి పార్టీలను అధికారం తీసుకువచ్చారు. నాడు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలోనే ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అన్ని అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విజయవంతం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు కూటమి పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారని కూటమి ప్రభుత్వం – పజాపక్షం అని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. దానికి అనుగుణంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ బహిరంగ సభను 10 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురంలో నిర్వహించే బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి పార్టీలకు చెందిన అగ్రనాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కావున శ్రీ సత్యసాయి జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీజేపీ టీడీపీ జనసేనా కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రామగిరిలో ఘనంగా పెద్దమ్మ జాతర..

### – బోనాలు, కల్లుఘటంతో అమ్మవారికి పూజ...



రామగిరి మేజర్ న్యూస్: ప్రతి ఏటా మాల పౌర్ణమి సందర్భంగా అమ్మవార్లకు జాతరను నిర్వహించుకోవడం మన తెలుగువారి సంప్రదాయం. ఆదివారం రామగిరి మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లికి ఘనంగా జాతర నిర్వహించారు. 16 సంవత్సరాల తర్వాత ఈ జాతరను నిర్వహించుకుంటున్నామని కార్యనిర్వాహకులు తెలిపారు. ముందుగా అమ్మవారికి కల్లుఘటం బోనాలతో నైవేద్యాలను సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృప ప్రతి ఒక్కరి మీద ఉండాలని ప్రజలందరూ కోరుకున్నారు. సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి వడి బియ్యం పసుపు కుంకుమను సమర్పించారు. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక రాష్ట్రాల నుంచి విశేషంగా తరలివచ్చారు. అలాగే కొల్లాపూర్ అమ్మ తల్లికి కూడా బోనాలను సమర్పించి భక్తులు తమ మొక్కలను తీర్చుకున్నారు. జాతరకు తరలివచ్చిన భక్తులకు కార్యనిర్వహకులు శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతర సందర్భంగా పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసి వివిధ రకాల పూలతో అలంకరించారు. రెండు రోజులపాటు పెద్దమ్మ జాతర వైభవంగా జరిగింది.

## నేడు మూడు మండలాల్లో పర్యటించనున్న ఎమ్మెల్యే



రామగిరి మేజర్ న్యూస్: నేడు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మూడు మండలాల్లో పర్యటించనున్నారు అని టిడిపి కార్యాలయ వర్గాలు తెలిపాయి. నేడు ఉదయం 11గంటలకు పరిటాల సునీతమ్మ , ఏలూరి సాంబశివరావు మన రామగిరి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేస్తున్నారు... తరువాత కనగానపల్లి, చెన్నై కొత్తపల్లి మండలంలో జరిగే వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. కావున రామగిరి మండల బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు రేపు ఉదయం 11గంటలకు రామగిరి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాకి రావలసినదిగా కొరుచున్నాము అని రామగిరి మండలం టిడిపి నాయకులు పిలుపునిచ్చారు.

## హోరా హోరీగా సాగుతున్న క్రికెట్ టోర్నీ

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో ఆదివారం 19వ రోజు అటల్ బిహారి వాజ్‌పాయ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 పోటీలు ఉత్కంఠభరితంగా, హోరాహోరీగా కొనసాగాయి. ఆదివారం నిర్వహించిన మూడు ఆసక్తికరమైన మ్యాచుల్లో ఆరు జట్లు తమ ప్రతిభను చాటుకున్నాయి. మొదటి మ్యాచ్‌లో గొట్లూరు జట్టు , ఎగ్ రైస్ జట్టు తలపడ్డాయి. తొలుత బ్యాటింగ్ చేసిన గొట్లూరు జట్టు 20 ఓవర్లలో 133 పరుగులు 5 వికెట్లు కోల్పోయి ఘనత సాధించగా, ప్రతిగా బరిలోకి దిగిన ఎగ్ రైస్ జట్టు 85 పరుగులకే పరిమితమైంది. ఈ పోరులో 48 పరుగుల తేడాతో గొట్లూరు జట్టు విజయాన్ని సొంతం చేసుకుంది.రెండవ మ్యాచ్‌లో మేడాపురం ఫ్రెండ్స్ జట్టు మరియు సోమేందపల్లి – లెవెన్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన మేడాపురం ఫ్రెండ్స్ జట్టు 70 పరుగులు మాత్రమే సాధించగా, అనంతరం లక్ష్యాన్ని సులువుగా చేధించిన సోమేందపల్లి – లెవెన్స్ జట్టు కేవలం రెండు వికెట్లు కోల్పోయి విజయం సాధించింది. ఈ పోరులో 8 వికెట్ల తేడాతో సోమేందపల్లి – లెవెన్స్ జట్టు ఘనవిజయం నమోదు చేసుకుంది. తదుపరి మూడవ మ్యాచ్‌లో పీ.కే.డి థండర్స్ జట్టు మరియు ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన



పీ.కే.డి థండర్స్ జట్టు 122 పరుగులు 4 వికెట్లు కోల్పోయి రాణించగా, అనంతరం లక్ష్యాన్ని చేధించేందుకు బరిలోకి దిగిన ఇండియన్ ఆర్మీ సోల్జర్స్ జట్టు 83 పరుగులకే పరిమితమైంది. ఫలితంగా 39 పరుగుల తేడాతో పీ.కే.డి థండర్స్ జట్టు ఘనవిజయం సాధించింది. రోజంతా జరిగిన ఈ మూడు ఉత్కంఠభరితమైన పోటీల్లో చైతన్య కుమార్ (గొట్లూరు), జై (సోమేందపల్లి – లెవెన్స్), గుండు (పీ.కే.డి థండర్స్) అత్యుత్తమ ప్రతిభ కనబరిచి "ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్" బహుమతిని అందుకున్నారు. విజేతలకు బీజేపీ నాయకులు, సీనియర్ క్రికెట్ ప్లేయర్లు జ్ఞాపికలు అందజేస్తూ ఆటగాళ్లను అభినందించారు.

## వైసిపి చేస్తున్న దుష్ప్రచారానికి ముగింపు పలుకుదాం

### – 10న జరిగే సూపర్ సిక్స్–సూపర్ హిట్ సభను విజయవంతం చేద్దాం

### – మంత్రి గొట్టిపాటి, పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే ఆనందరావు పిలుపు

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు విషయంలో వైసీపీ చేస్తున్న దుష్ప్రచారానికి సూపర్ సిక్స్–సూపర్ హిట్ సభ ద్వారానే సమాధానం చెబుదామని ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు, టిడిపి నాయకులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు పిలుపునిచ్చారు. ఈనెల 10న అనంతపురంలో జరగబోయే విజయోత్సవ సభకు సంబంధించి... ధర్మవరం టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, జనసేన నాయకుడు మధుసూదన్ రెడ్డితో పాటు ధర్మవరం నియోజకవర్గానికి చెందిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మంత్రి గొట్టిపాటి రవి మాట్లాడుతూ పరిటాల రవితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ సందర్భంగా వెంకటాపురం వెళ్లడం చాలా సంతోషంగా ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం ఏ విధంగా అధ్వానంగా మారిందో అందరికీ తెలుసునన్నారు. ఇలాంటి పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే కాకుండా చెప్పిన మాట ప్రకారం అన్ని పథకాలు అమలు చేస్తున్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం పదేళు వెనక్కు వెళ్లిందని.. ఇలాంటి పరిస్థితుల్లో మళ్ళీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు ఓవైపు సంక్షేమాన్ని



మరోవైపు అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఎవరు ఊహించని విధంగా 14 నెలల్లోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఈ సభను విజయవంతం చేసేందుకు కూడా ప్రజలు ముందుకొస్తున్నారన్నారు.

ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని ప్రజల అభిప్రాయం అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో డబ్బులు ఉండి పథకాలు అమలు చేయడం లేదని.. చంద్రబాబు నాయుడు సమర్థత వల్లే పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేపే విధంగా సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరొకసారి వైసీపీ నాయకులకు అవకాశం ఇవ్వకుండా వారు చేసే దుష్ప్రచారాలకు తెరదించాల్సిన అవసరం కూడా ఉందన్నారు. ఇందు కోసం ప్రతి కార్యకర్త, నాయకుడు ముందుకు రావాలన్నారు. అనంతపురం జిల్లాలో 14 స్థానాలకు 14 గెలిచారని అందుకే ఈ జిల్లా నుంచి రాష్ట్ర ప్రజలకు సందేశం ఇవ్వడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న వితరణ



హిందూపురం మేజర్ న్యూస్: – టీడీపీ మైనారిటీ యువత ఆధ్వర్యంలో హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి ఆదివారం రోగులకు, వారి కుటుంబ సభ్యులు ఆకలిని తీర్చే విధంగా అన్న వితరణ కార్యక్రమం చేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా పురం లో నిరుపేద ప్రజలకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమం దాదాపు రెండు నెలలుగా చేయడం జరుగుతోంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఎం.డిఎస్ ఇందాద్ , బండ్లపల్లి బాబా , టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి ఎం డి ఎస్ అమన్, 7 వ వార్డ్ మహబూబ్ బాషా, బండ్లపల్లి హసీబ్,అక్బర్ , ఐటిడిపి సాదిక్, యాసిన్, రెహ్మాన్, ఉజేఫా తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



అమడగూరు, మేజర్ న్యూస్: మండలంలోని చినగానిపల్లి గ్రామ రైతులకు సకాలంలో పంట ల ఉత్పత్తికి, అధిక దిగుబడికి, పంట పెరుగుదలకు ఏరియా పంటలకు చాలా అవసరం. అలాంటి యూరియా రాష్ట్ర వ్యాప్తంగా కొరత ఉన్నది మండల అగ్రికల్చర్ ఏవో వెంకట నారాయణ ఆచారి రైతులకు సకాలంలో యూరియా అందిస్తే వారు అధిక దిగుబడి తెచ్చుకోవచ్చని రైతులకు సకాలంలో యూరియా అందిస్తున్నారు. ఆదివారం అని చూడకుండా సెలవు దినం అను కోకుండా పల్లెల్లోకి వెళ్లి రైతులను మొబ్లేషన్ చేసి రైతు ఎంత పంట పెట్టినాడో పంట కు తగ్గ ఎరువులను అందిస్తున్నారు. చినగానిపల్లి నందు రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి ఏ డి ఏ సనావుల్లా మండల వ్యవసాయ అధికారి వెంకట రమణాచారి, ఏఈ ఓ రమేష్ నాయక్, వి ఎస్ ఏ అమితాజ్, ఎం పి ఓ అరవింద్, రెవెన్యూ సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిని కలిసిన జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహ మూర్తి




మడకశిర మేజర్ న్యూస్:రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని ఆదివారం రాప్తాడు లోని పార్టీ కార్యాలయంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మాని పల్లి నరసింహామూర్తి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరిస్తూ వైఎస్ఆర్సిపిని గ్రామస్థాయి నుంచి మరింతగా బలోపేతం చేయాలని నాయకులకు ఆయన సూచించారు. అదేవిధంగాకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమాన్ని విస్మరించి కష్టాలకు గురి చేస్తుండడంతో వైఎస్ఆర్సిపి రైతులకు అండగా నిలవాలని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుసెప్టెంబర్ 9న ఆర్ డి ఓ కార్యాలయం వద్ద చేపట్టే నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వారికి సూచించారు. అదేవిధంగా దళితుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి తో పాటు రాప్తాడు రూరల్ జెడ్పిటిసి చంద్రశేఖర్, మడకశిర పట్టణ ఉపాధ్యక్షులు గోపి చిరంజీవి, హనుమంతరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం పరిరక్షణ అవగాహన



కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నందు ఆదివారం క్రీడా మైదానం పరిరక్షించుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకొందాం అవగాహన కార్యక్రమంలో భాగంగా కోచింగ్ క్యాంపు క్రీడాకారులకు సింగిల్ డబుల్ వికెట్ క్రికెట్ పోటీలు శుక్రవారం నుంచి నిర్వహిస్తున్నట్లు కోచ్ నజీర్ తెలిపారు. ఆదివారం జరిగిన పోటీలలో అండర్ 14 విభాగం లో డబల్ వికెట్ విభాగంలో అజ్మల్, ఆహీల్ విజేతలు కాగా ప్రమోద్, అఖిల్ ఉప విజేతలుగా నిలిచారు. అండర్ 16 సింగిల్ వికెట్ విభాగం లో సాదిక్ విజేత గా, మహమ్మద్ సాద్ ఉప విజేత గా నిలిచారు. అండర్ 19 విభాగంలో నరసింహ విజేతగా, జితేంద్ర ఉప విజేత గా నిలిచారు. బెస్ట్ ఫీల్డర్ గా ఆహిల్ బహుమతి అందుకున్నారు. క్రీడా కారుల తల్లిదండ్రులకు నిర్వహించాల్సిన పోటీలు సమయ భావం కారణంగా సోమవారం నిర్వహించనున్నట్లు కదిరి మండల క్రికెట్ సభ్యులు ఎల్లప్ప, ముబారక్, విజయ్ లు తెలిపారు.

## తాగునీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని తుమ్మల కుంట్లపల్లి పంచాయతీ పరిధి లోని ఎగువ చెర్లోపల్లి, బసప్పగారిపల్లి గ్రామాల్లో ఆదివారం సర్పంచ్ శ్రీదేవి తాగునీటి సౌకర్యం కల్పించినట్లు గ్రామ స్తులు తెలిపారు. గ్రామీణ మంచినీటి పథకం మోటార్లు కాలిపోయి, నీటి ఎద్దడి నెలకొన్న విషయం తెలుసు కున్న సర్పంచ్ శ్రీదేవి గ్రామాల్లో పర్యటించి మంచినీటి బోరు మోటార్లు మరమ్మ తులు చేయించి గ్రామాల్లో నీటి సరఫరా సౌకర్యం కల్పించారని గ్రామస్తులు తెలిపారు. తాగునీటి సమస్య తెలుసుకున్న సర్పంచ్ శ్రీదేవి త్వరితగతిన బోరు మోటార్లు మర మ్మతులు చేయించి మంచినీటి సౌకర్యం కల్పించడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## యోగా గురువులకు ఘన సన్మానించిన యోగా సాధకులు

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని పాండురంగ నగర్ లో వివేకానంద యోగా తెరిపి ఇన్స్టిట్యూట్ లో గత కొన్ని సంవత్సరాలుగా యోగా నేర్చుకున్న యోగ సాధకులు ఆదివారం యోగా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ యోగా తోనే ఆరోగ్యం మెరుగుపడుతుందని, యోగ వల్ల మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చన్నారు. అదేవిధంగా యోగా వల్ల సర్వరోగ నివారణ పొందవచ్చన్నారు. ఈ యోగ సాధన ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ గురువులు జీ.కే.సత్యనారాయణ ,కార్యదర్శి కరే రమేష్ , దేవాంగ శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఉపాధ్యాయ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నీ

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నాలుగు నియోజకవర్గాల టీచర్స్ ఫ్రెండ్లీ టికెట్ టోర్నమెంట్ నిర్వహించగా.. ఆదివారం ఫైనల్ మ్యాచ్ నంబుల పూలకుంట, ధర్మవరం జట్ల మధ్య జరిగింది.ధర్మవరం మొదటగా 11 ఓవర్లలో పది వికెట్ల నష్టానికి 68 పరుగులు చేసింది. తర్వాత నంబుల పూలకుంట జట్టు 11 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 72 పరుగులు చేసి విజయం సాధించింది.ఈ టోర్నీలో ఫెయిర్ ప్లే అవార్డు ముదిగుబ్బ జట్టుకు లభించింది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ హరీష్ కుమార్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సందీప్ కుమార్, బెస్ట్ కీపర్ అవార్డు మహమ్మద్ రఫీ, బెస్ట్ బ్యాట్స్మెన్ అవార్డ్ పవన్ కుమార్, బెస్ట్ బౌలర్ అవార్డు ఆనంద నాయక్, బెస్ట్ ఫీల్డర్ అవార్డు సందీప్,బెస్ట్ కెప్టెన్ అవార్డు శ్రీనివాసులు లభించడం జరిగింది. ఈ అవార్డులను మండల విద్యాశాఖ అధికారులు, గోపాల్ నాయ క్, సురేష్, రమణ, ఫ్యాప్టో నాయకులు హరి ప్రసాద్ రెడ్డి, గౌస్ లాజం, సురేందర్, సీనా, రమణ, గంగాధర్ రెడ్డి, జయ కుమార్, లక్ష్మీ నారాయణ రెడ్డి తదితర నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది.టోర్నీకి స్పాన్సర్ చేసిన



ఉపాధ్యాయులు శ్రీనివాసులు, పవన్, హరి ప్రసాద్ రెడ్డి, గౌస్ లాజం, చందు లను మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, సురేష్ రమణ, ఉపా ధ్యాయులు అభినందించడం జరిగింది.ఆర్గనైజర్లు శ్రీనివాస్, సురేష్, యోగి మనోహర, అశ్వర్థ, రుద్రం రెడ్డి, శంకర్ నారాయణ రెడ్డి, ఆజం, రమణ, మహేందర్ రెడ్డి తదితరులు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ పి కుంట కెప్టెన్ శ్రీని వాసులు, ధర్మవరం కెప్టెన్ వెంకటేశ్వర్లు దాదాపు 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సేవారత్న అవార్డుకు ఎంపిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : కడప నగరంలో ఆది వారం జరిగిన ప్రజా సంకల్ప వేదిక పై రాష్ట్రస్థాయి సేవా రత్న అవార్డ్ రావడం చాలా ఆనందంగా ఉందని అవార్డు గ్రహీత నరేంద్ర ప్రసాద్ సంబంధిత సంస్థ కు అభినందనలు తెలి పారు. అంకిత భావంతో ప్రజలకు సేవలందించినందుకు సంతృప్తిగా ఉందని, అవార్డు గ్రహీత ఆనం దాన్ని వ్యక్తం చేశారు. ఆ సేవలను గుర్తించి నాకు ఈ సన్మానం చేసిన సంస్థ కు, సభ్యులకు కృతజ్ఞ తాభినందనలు తెలిపారు. మరింత బాధ్యతగా ముమ్ముం దు మరింతగా సేవలందిస్తానని తెలిపారు.

## రైతులకు రాయితీపై జిప్సమ్ సరఫరా



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంనకు ఆరువందల బ్యాగులు 30 మెట్రిక్ టన్నుల జిప్సమ్ 28.6 శాతం రాయితీ పై సరఫరా చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 కిలోల బస్తా పూర్తి ధర 262.2 రూపాయలని తెలియజేశారు.ఒక బస్తా రాయితీ రూ. 75 రైతు చెల్లించవలసి వుంటుందని మిగతా రూ. 187.2 రాయితీ వుంటుందని తెలియజేశారు.ఒక రైతుకు 4 బస్తాలు మాత్రమే అందిస్తామన్నారు.మండలంలోని జిప్సమ్ కావలసిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్, మొబైల్ నెంబర్ తీసుకొని శింగనమల రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ సిబ్బంది ని సంప్రదించగలరని ఆయన రైతులకు తెలియజేశారు.

## రైతు పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**– బుల్ల సముద్రం పంచాయతీ అధ్యక్షులు రంగస్వామి**

మడకశిర, రూరల్ న్యూస్: వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, నియోజకవర్గ సమన్వయకర్త ఈ ర లక్కప్ప ఆధ్వర్యంలో పెనుగొండ ఆర్డిఓ కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించే రైతు పోరుబాట కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని బుల్లసముద్రం పంచాయతీ వైఎస్ఆర్సిపి పంచాయతీ అధ్యక్షులు రంగస్వామి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆర్ సుధాకర్, పంచాయతీ బూత్ కన్వీనర్ శ్రీరామ్, పాల్గొన్నారు.



## వడ్డెర రాష్ట్ర కార్పొ రేషన్ డైరెక్టర్ వల్లిపి శ్రీనివాసులుకు సన్మానం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: వడ్డెర రాష్ట్ర కార్పొ రేషన్ డైరెక్టర్ వలిపి శ్రీనివాసులును ఆదివారం సూర్య వంశ వడియారాజుల సంఘం ఆధ్వర్యంలో శాలువలు, పూలమా లలు వేసి, కేక్ కోయిం చి ఘనంగా సత్కారిం చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఇడగుట్ట ఆంజనేయులు, ఉపా ధ్యక్షులు దండగల చన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి చంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మస్తానమ్మ మాట్లాడుతూ వడ్డెర రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గా నియోజక వర్గం లోని కొత్తచెరువు కు చెందిన వల్లిపి శ్రీనివాసులును ఎంపిక చేయడం హర్షించ దగ్గ విషయమని కొనియాడారు. వలిపి శ్రీనివాసులు పార్టీకి చేసిన సేవలను గుర్తిం చి టిడిపి అధిష్టానం సముచిత గౌరవం ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. ఇందుకు సహకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చలపతి, ఆర్టీసీ డ్రైవర్ జయచంద్ర, వెంకట నారాయణ, డీలర్ గంగులప్ప, విజయ్ కుమార్. వెంకటేష్, దామోదర్, రంగనాయకులు, వెంకట్ నారాయణ, ఆదినారాయణ, తారకనాథ్, వి. శ్రీని వాసులు, డి. రామ చంద్ర, కే. శ్రీరాములు, పాల్గొన్నారు.

## జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులుగా రాప్తాడు భోగం ధనుంజయ

రాప్తాడు మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులుగా రాప్తానికి చెందిన భోగం ధనుంజయ నియమితుల య్యారు . ఈ సందర్భంగా ఆదివారం రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం అధ్యక్షుడు బండారి కృష్ణమూర్తి జిల్లా వాల్మీకి సేవా సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన ధనుంజయకు నియామక పత్రాన్ని అందజే శారు . ఈ సందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు గతంలో ఎన్నో పోరాటాలు చేసామని కానీ ప్రభుత్వ లపై ఎలాంటి చిత్తశుద్ధి లేదని ముందు ముందుకు వాల్మీకి సేవా సంఘం ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించేందుకు వాల్మీకి హక్కులను సాధించుకునేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు ఇతర వాల్మీకి సంఘం నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సంఘం నాయకులు నరసింహ , శరవన్ కుమార్ , మేకల శివ , అక్కులప్ప , నరేష్, అంజి పాల్గొన్నారు



## యూరియా సరఫరాలో అక్రమాలపై

# కేసులు నమోదు చేయండి..

### - జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: యూరియా సరఫరాలో అక్రమాలు జరిగినా, నిర్దేశిత ధరాలకన్నా అధిక ధరలకు విక్రయించినా కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ యూరియా స్టాక్, సరఫరా తదితర అంశాలపై ఆర్డీవోలు, ఏడీఏలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా సరఫరాలో అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిర్దేశిత ధరాలకన్నా అధిక ధరలకు విక్రయించినట్లు వార్తలు వస్తున్నాయని, దీనిపై విచారణ చేసి కేసులు నమోదు చేయాలన్నారు. ఆర్డీవోలు, ఏడీఏలు క్షేత్రస్థాయిలో



పర్యటించి ఆర్ఎస్కే ల వారీగా పంట నమోదు వివరాలు సేకరించి అందులో యూరియా వేయు పంటలకు ఎంత విస్తీర్ణంలో ఎంత మోతాదులో వేయాలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రోజువారీగా రాబోవు 30 రోజులకు యూరియా సరఫరా పై ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.
యూరియా నిల్వలు ఆర్ఎస్కే కు రాకముందే ఆ గ్రామంలో ముందుగా రైతులకు సమాచారం అందించి ఎంత మోతాదు వస్తున్నది, ఎంత మంది రైతులకు సరిపోతుందని తెలియజేసి ముందుగా అవసరం ఉన్న రైతులకు టోకెన్ల వారిగా పంపిణీ చేయాలని,ఈ పంపిణీ అంతా వ్యవసాయ అధికారులు దగ్గర ఉండి పర్యవేక్షించాలన్నారు.
ప్రస్తుతం స్టాక్ ఎంత ఉంది ఆ స్టాక్ ను ఎంతమందికి సరఫరా చేయగలం అనే ప్లాన్ ముందుగానే అధికారులు రూపొందించుకోవాలన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కేంద్రాలనుండి పోర్టల్ నందు తప్పకుండా ప్రభుత్వం నిర్దేశించిన వివరాలను నమోదు చేయాలన్నారు. డిమాండ్ సప్లై మేరకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు ఆర్డీవోలు, వ్యవసాయ అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# పరిటాల ఇంట మంత్రులు, ఎమ్మెల్యేల సందడి..

## మహాలయ పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, టిడిపి నేతలు..

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్ బహిరంగ సభ విజయవంతంపై సమీక్ష..

రామగిరి మేజర్ న్యూస్: రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, టిడిపి రాష్ట్ర నాయకులు రాకతో పరిటాల స్వగ్రామం రామగిరి మండలం వెంకటాపురంలో సందడి వాతావరణం కనిపించింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ కోసం జిల్లాకు వచ్చిన మంత్రులు.. ఆదివారం వెంకటాపురంలో పర్యటించారు. రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్,రవాణా శాఖా మంత్రి మండ్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివ రావు, ఉగ్ర నరసింహా రెడ్డి, ఆనంద్ రావు, రాష్ట్ర మారీ టైం బోర్డు ఛైర్మెన్ దామాచర్ల సత్యతో పలువురు రాష్ట్ర నాయకులు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్చార్జి శ్రీరామ్ ఆహ్వానం మేరకు వెంకటాపురం వచ్చారు. ముందుగా వారు పరిటాల ఘాట్ వద్ద నివాళులర్పించారు. ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాలను పరిశీలించారు. అనంతరం పరిటాల సునీత, శ్రీరామ్ తో కలసి మహాలయ



పౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10 న జరగనున్న "సూపర్ సిక్స్ - సూపర్ హిట్" భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం గురించి సమీక్షించడంతో పాటు జిల్లా రాష్ట్ర రాజకీయాల గురించి చర్చించుకున్నారు. పరిటాల రవితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆ రోజుల్లో ఆయన చేసిన రాజకీయం రాష్ట్రంలో ఎంతో మందికి ధైర్యాన్ని ఇచ్చిందని సీనియర్ నాయకులు అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర నాయకులు రావడంతో వెంకటాపురంలో సందడి వాతావరణం నెలకొంది. రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి నాయకులు తరలివచ్చి మంత్రులు ఎమ్మెల్యేలను కలిశారు.

## అన్నదాత కోసం వైసిపి పోరుబాట

### - తరలిరావాలని రైతులకు మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపు

నల్లమాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం ప్రభుత్వంలో అన్నదాతకు ఎరువులు కొరత సృష్టించి ఇబ్బందులకు చేస్తున్న వైనంపై ఈనెల 9న సత్య సాయి జిల్లా కేంద్రంలో రైతన్నలతో కలిసి పోరాబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పుట్టపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి విలేకర్ల సమావేశంలో పేర్కొన్నారు. సంద ర్భంగానే పోరుబాట పోస్టర్లను ఆదివారం నాయకులతో కలిసి మండలంలోని స్వగ్రామమైన నల్ల సింగయ్యగారిపల్లి లో విడుదల చేశారు. ఈ సందర్భంగా నే మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి రైతన్నలకు చేస్తున్నది శూన్య అన్నారు. అంతే కాకుండా అధికారం ఉంది కదా అని రైతు సేవ కేంద్రాల ద్వారా వచ్చిన యూరియా, మందులను నాయకుల ఎరువుల బ్లాక్ మార్కెట్ కి తరలించి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. మాజీ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో పుట్టపర్తి లోని వైయ స్సార్సీపి కార్యాలయం నుండి ఆర్డిఓ ఆఫీసు వరకు శాంతి యుత ర్యాలీను చేపడుతున్నట్లు తెలిపారు.నియోజకవర్గంలోని వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు,సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, అను బంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలా ల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు నాగరాజు నాయుడు, నరసింహ మూర్తి ,ఆసాది గంగిశెట్టి, ఎన్ హెచ్ భాష ఉన్నారు.



## లేపాక్షి ఆలయం మూత..



లేపాక్షి ,మేజర్ న్యూస్ :లేపాక్షి మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయాన్ని ఆదివారం రాత్రి సంభవించే చంద్రగ్రహణం సందర్భంగా మూత వేయడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి, ఆలయ అర్చకులు తెలిపారు. తిరిగి సోమవారం ఉదయం 7 గంటలకు ఆలయ శుద్ధి అభిషేకాల అనంతరం ఎనిమిది గంటలకు భక్తులకు సామూహిక దర్శనం కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## శ్రీవారి ఆలయం మూత..

కదిరి, మేజర్ న్యూస్ :చంద్రగ్రహణం కారణంగా పట్టణం లోని శ్రీమతి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ తలుపులు ఆదివారం ఆలయ అర్చకులు మూసి



వేయడం జరిగింది. ఆలయానికి ఉన్న తూర్పు రాజగోపురం ముఖ ద్వారం మధ్యాహ్నం 1:30 నిమి షాలకు మూత వేయడం జరిగిం దని, తిరిగి సోమవారం ఉదయం 6 గంటలకు శ్రీవారి ఆలయం తలుపులు తెరిచి ఆలయ శుద్ధి, పుణ్యాహవాచనం, ఆలయ ప్రోక్షణ, పరివార దేవత మూర్తుల కు పులికాపు నిత్య కైంకర్యాలు గావించి, ఉదయం 8. 30 నిమిషాల నుండి తిరిగి స్వామివారి దర్శనాన్ని భక్తులకు కల్పించడం జరుగుతుందని ఆలయ అర్చకులు, ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.



## మంత్రులు, ఎమ్మెల్యేలతో సూపర్ హిట్ విజయోత్సవ సభ పై చర్చ

**విషయాల గురించి వివరించిన మొబలైజేషన్ కమిటీ సభ్యులు పత్తి చంద్రశేఖర్**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ సన్నాహక కార్యక్రమంలో భాగంగా ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు తో కలిసి మొబలైజేషన్ కమిటీ సభ్యులు , ఏపీ స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ మొబలైజేషన్ గురించి చాలాసేపు మాట్లాడారు. ఈ సభను దిగ్విజయం చేసేందుకు పలు అంశాల గురించి చర్చించినట్లు పత్తి చంద్రశేఖర్ తెలిపారు.

## అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించిన వైసీపీ నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు అన్నదాత పోరు పోస్టర్లను ఆవిష్కరించారు. మొదటగా వైయస్ఆర్ విగ్రహంనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 9న నిర్వహించే రైతు పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి ఎన్వీ నారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ రెడ్డి, మండల కన్వీనర్లు పూల ప్రసాద్ ,ఎల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,ఖాదర్ వల్లి,మహేష్ రెడ్డి,కోఆప్షన్ సభ్యులు ఆలీభాషా, నాయకులు గొల్లారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,బెస్త వెంకట నారాయణ, గురుమూర్తి రెడ్డి,భాస్కర్ రెడ్డి,శివపురం రమణ,లగిశెట్టి రాజు,నాగ, వెంకటప్పు, సర్పంచ్ వెంకట్రాముడు, శివమ్మ, శకుంతలమ్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లాకు స్వాగతం పలికిన టిడిపి నేతలు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌ను విద్యార్థి జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్‌యాదవ్, కర్నూలు ఐటీడీపీ అధ్యక్షులు నిమకల్లు రవియాదవ్, టీడీపీ నేత అరవింద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు పార్టీ పదవుల్లో కానీ, నామినేటెడ్ పోస్టుల్లో కానీ తగిన గుర్తింపునిస్తుందని తెలిపారు.

## కేతిరెడ్డి పెద్దారెడ్డి తిరిగి వెళ్లిపోవడాన్ని వక్రీకరించవద్దు..!

**తాడిపత్రి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్షావలి, టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున వెల్లడి**



తాడిపత్రి, మేజర్ న్యూస్: శనివారం ఉదయం తాడిపత్రికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదివారం ఉదయం తిరిగి వెళ్లిపోవడాన్ని వక్రీకరించవద్దని తాడిపత్రి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్షావలి, టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం మధ్యాహ్నం వారు ఇరువురూ ఒక వీడియోను విడుదల చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో శనివారం ఉదయం తాడిపత్రి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదివారం ఉదయం తిరిగి వెళ్లిపోవడం పట్ల మీడియాలోనూ, తదితరాల్లోనూ వచ్చిన ఊహాగానాలు పలువురిలో అపోహలను పెంచే ఇదే గానూ, అపార్థాలకు దారి తీసేలా ఉన్నాయని వారు స్పష్టం చేశారు. అందుకే తాము ఈ వీడియోను విడుదల చేయాల్సి వస్తోందని తెలియజేశారు. వైసిపి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలోకి నిరభ్యంతరంగా అడుగుపెట్టవచ్చని.. అదే సందర్భంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా... జనజీవనానికి ఎలాంటి ఆటంకం కలిగించకుండా మన గలిగితే ఇటు టిడిపి శ్రేణులకు గానూ, అటు జనజీవనానికి గానీ ఎటువంటి ఇబ్బందులు లేవని వారు స్పష్టం చేశారు. అయితే శనివారం తాడిపత్రిలోకి ప్రవేశించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఉన్న ఫళంగా ఆదివారం ఉదయం తిరిగి తాడిపత్రి నుంచి వెళ్లిపోవడాన్ని కొన్ని మీడియా సంస్థలు, పలువురు వక్రీకరించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శనివారం కేతిరెడ్డి పెద్దారెడ్డి ఒక్కరే తాడిపత్రిలోని తన నివాసానికి చేరుకున్నారే తప్ప వారి కుటుంబ సభ్యులు ఎవరూ ఇక్కడికి రాలేదని వారు చెప్పారు. అయితే ఆదివారం మహాలయ పున్నమి ఉన్న కారణంగా ఆయన తిరిగి తన స్వగ్రామానికి వెళ్లారే తప్ప పోలీసులు ఎలాంటి ట్విస్టులు ఇవ్వలేదని మీడియా సంస్థలు, ప్రజలు గమనించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడనంతవరకు నిరభ్యంతరంగా అడుగుపెట్టవచ్చని వారు స్పష్టం చేశారు. ఇందులో ఎవరి ఆటంకాలు, ఆక్షేపణలు, అవాంతరాలు ఉండవని కూడా వారు మరోసారి వెల్లడించారు.

## కొప్పల మీనాక్షమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బలిజ నేతలకు ఘన సన్మానం..

**నామినేటెడ్ పదవులు పొందిన 12 మందిని ఘనంగా సన్మానించిన రవికాంత్ రమణ**





అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు పొందిన 12 మంది బలిజ నేతలను కొప్పల మీనాక్షమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు రవికాంత్ రమణ ఆదివారం స్థానిక అనంత కన్వెన్షన్ హాల్లో ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా అహుడా చైర్మన్ టీసీ వరుణ్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పదుచూరి భవాని రవికుమార్, స్టేట్ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, సింగనమల మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు, కదిరి మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ మేకల చెరువు అనసూయమ్మ, అనంతపురం సింగిల్ విండో ప్రెసిడెంట్ పావురాయి రఘు, కొత్తచెరువు సింగిల్ విండో ప్రెసిడెంట్ పూల శివప్రసాద్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కోటి గారి వన్నప్ప, రాయల్ మహేష్, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ అడిషనల్ సెక్రటరీ లక్ష్మన్న, ఐదవ జోన్ కాపునాడు ప్రధాన కార్యదర్శి పూల పాండురంగయ్య లను శాలువాలు కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రవికాంత్ రమణ మాట్లాడుతూ.. బలిజ యువత రాజకీయంగా వివిధ స్థాయిలో నామినేటెడ్ పదవులు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాగే బలిజ కుటుంబ సభ్యులు మునుముందు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయి పదవులు పొందాలని అభిలాషించారు. నూతనంగా పదవులు పొందిన అందరికీ రవికాంత్ రమణ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు తొండపునాటి శంకర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ జే ఎల్ మురళీధర్, జనసేన రాష్ట్ర నాయకులు కాయగూరల లక్ష్మీపతి, పగడాల మల్లికార్జున, బలిజ సంఘం యువజన అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మ చౌదరిని సన్మానించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర మేజర్ న్యూస్: అనంతపురం పట్టణంలో వచ్చే బుధవారం సీఎం చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించే సూపర్ సిక్స్ - సూపర్ హిట్" కార్యక్రమం లో భాగంగా అనంతపురం కు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు నివాసానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రభుత్వ వైద్యులు అల్తాఫ్**



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గురు కుల విద్యా లయంను ఆదివారం ప్రభుత్వ వైద్యులు అల్తాఫ్ సందర్శిం చారు. పాఠశాలలోని విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, సిబ్బందికి పలు సలహా సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం సీజనల్ జ్వరాలు వస్తు న్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వేడి నీళ్ళను చల్లార్చి తాగాలని సూచించారు. విష జ్వరాలు పట్ల అప్ర మత్తంగా ఉండాలని సిబ్బందికి తెలియ జేశారు. ఏమైనా జ్వర లక్షణాలు ఉంటే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాలని విద్యార్థినులకు వైద్యాధికారి పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్స్, ఏఎన్ ఎంలు , ఆశా కార్యకర్తలు కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అన్యాయం చేస్తే అధోగతే...

### అన్నదాత పోరు పోస్టర్ల విడుదలలో మెట్టు గోవిందరెడ్డి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** వ్యవసాయ జూదంలో ఆటుపోట్లను అధిగమించి, అందరికీ అన్నం పెట్టేందుకు ఆరుగాలం శ్రమిస్తున్న అన్నదాతకు అన్యాయం చేస్తే పుట్టగతులు ఉండవని, అధోఃగతి పాలవడం ఖాయమని వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి రైతన్నను వంచిస్తున్న కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. స్థానిక తన స్వగృహంలో అన్నదాతకు బాసటగా వైఎస్సార్సీపీ చేపడుతున్న "అన్నదాత పోరు" ను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ ఆదివారం అన్నదాత పోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అడుగడునా రైతన్నలను మోసం చేస్తూ వచ్చిందని ఆరోపించారు. ప్రభుత్వం రైతన్నలకు చేస్తున్న మోసం పై రెవెన్యూ డివిజన్ కళ్యాణదుర్గంలో ఈనెల 9వ తేదీన చేపట్టబోతున్న అన్నదాత పోరుకు పార్టీ శ్రేణులతో పాటు పార్టీ నాయకులు రైతులు తరలి రావాలని కోరారు. మొదటి ఏడాది రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వం, ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలించి, ఎరువులు ఇవ్వడం లో కూడా రైతులను నిండా ముంచుతున్నారని విమర్శించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలకు మాత్రం ఎరువులు పుష్కలంగా దొరుకుతున్నాయని, సాధారణ రైతులకు మాత్రం యూరియా ఇవ్వకుండా నాశనం చేయడానికి కంకణం కట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అధిక వర్షాలతో పంట నష్టపోయిన రైతన్నలకు తక్షణం నష్టపరిహారం చెల్లించాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులను అన్ని విధాల ఆదుకోక పోతే వైఎస్సార్సీపీ రైతుల పక్షాన పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళు శివ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, వరికూటి అంపారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చేర్మెన్ ఎంద్రకాయల వంద్రప్ప, టౌన్ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మండల కన్వీనర్లు రామాంజినేయులు, రవీంద్రనాథ్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, మాజీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, నియోజకవర్గ బూత్ కన్వీనర్ ఆంజిరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు దిలావర్ భాష, సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, కల్యం చిత్రయ్య, రామకృష్ణారెడ్డి, బాబు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల బ్లాక్ మార్కెట్ పై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతు పోరుబాట

### రైతులకు న్యాయం జరగాలి - గోళ్ళ సూరి




**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఎరువులు సకాలంలో అందించకుండా రైతులను మోసగించడం వలన, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రమంతటా ఈ నెల 9వ తారీఖున తలపెట్టిన ఎరువుల బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు అనే పోస్టర్ను అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు, తలారి రంగయ్య ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ మండలాల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోళ్ళ సూర్యనారాయణ, సుదీర్ బాబు, కె హనుమంతరాయుడు, చంద్రశేఖర్ రెడ్డి, మరియు పార్టీ ప్రజా ప్రజా ప్రతినిధుల, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు కలసి పోరు బాట పోస్టర్లను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా రూరల్ కన్వీనర్ గోళ్ళ సూరి, సుధీర్, బిక్కి హరి, చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సకాలంలో రైతులకు యూరియా అందక రైతులు అప్పులు చేసి పంట సాగులు చేసిన, ప్రభుత్వం రైతులకు అందవలసిన యూరియాను దళారులకు ఇచ్చి రైతులు నష్టానికి నాంది పలికిందని కన్వీనర్ గోళ్ళ సూరి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, కళ్యాణదుర్గం ఇంచార్జ్ తలారి రంగయ్య ఆదేశాలు మేరకు పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు పోరుబాట గోడపత్రాలను ఆవిష్కరించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు యూరియా, పంట నష్ట పరిహారం, అందించాలని గోళ్ళ సూరి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 9వ తేదీ రైతులతో కలిసి ఆర్డీవో కార్యాలయం వరకు భారీగా ర్యాలీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజ్ కుమార్, బ్రహ్మసముద్రం ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, వికలాంగుల విభాగం అధ్యక్షులు పాత లింగ, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు తిప్పేస్వామి లీగల్ సెల్ అడ్వైజర్ రామాంజనేయులు, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు అతావుల్లా, విద్యార్థి అధ్యక్షులు షేక్షావలి, మాజీ పట్టణ కన్వినర్ తిరుమల వెంకటేష్, బిక్కి హరి, మంజు, రామిరెడ్డి, మల్లి, పండు, వన్నూరుస్వామి, జానీ, కళ్యాణదుర్గం పట్టణంలోని వైయస్సార్సిపి పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

### గురువులకు ఘన సన్మానం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1996 నుండి 2000 వరకు 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివిన 10 విద్యార్థులు ఆదివారం అపూర్వ కలయిక నిర్వహించారు. అలాగే చదువుతున్న రోజుల్లోని విద్యార్థి దశ లోని జ్ఞాపకాలను నెమరు వేసుకొని, ఆట పాటల మధ్య ఘనంగా సమావేశం ఏర్పాటు చేశారు. అలాగే అప్పటి గురువులు రఘురామిరెడ్డి, కుళ్ళాయప్ప, నాగిరెడ్డి, కుళ్లాయిరెడ్డి, సుబ్రమణ్యం, జయ చంద్రారెడ్డి, గోవింద రెడ్డి, జనార్ధన్ రెడ్డి, బాలకృష్ణ, ప్రకాష్, శంకర్ లకు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు క్రమశిక్షణతో జీవితం గడిపి, వారి వారి పిల్లలకు మంచి విద్యను ఎంత కష్టమైనా, నష్టమైన అందించాలన్నారు. తమను 25 సంవత్సరాలు గడిచినా గుర్తు పెట్టుకొని మమ్ములను ఆప్యాయంగా పిలిచి, ఘనంగా సత్కరించడం మాకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉందన్నారు. కేవలం ఉపాధ్యాయ వృత్తిలోనే గురు శిష్యుల బంధం బలంగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయిలో అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు గురువులకు ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# అహుడా చైర్మన్ టీసి వరుణ్ కు ఘనసన్మానం..

### పెద్దన్న పాత్రను పోషించాల్సిన బాధ్యత బలిజలపై ఉంది.. టీసీ వరుణ్ ఉద్ఘాటన

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** బలిజలు అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్దన్న పాత్రను పోషించాలన్న జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఆ బాధ్యతను నిర్వర్తించాల్సిన సమయం ఆసన్నమైందని జనసేన జిల్లా అధ్యక్షులు అహుడా చైర్మన్ టిసి వరుణ్ అన్నారు. ఆదివారం స్థానిక అనంత కన్వెన్షన్ హాల్లో కొప్పుల మీనాక్షమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపకులు రవికాంత్ రమణ కూటమి ప్రభుత్వంలో నామినేటెడ్ పదవులు పొందిన బలిజ నేతలను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన అనంతరం టిసి వరుణ్ మాట్లాడుతూ.. బలిజ కుల పెద్దలు యువతరం నాయకత్వం పట్ల చూపుతున్న అభిమానం ఎంతో ప్రోత్సాహాన్ని కలిగిస్తోందన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బలిజలు ఎమ్మెల్యేలు మంత్రులు తప్పకుండా అవతారన్నారు. అంతవరకు వదిలేది లేదని, అన్ని వర్గాలను కలుపుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా బలిజ కుల పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడాభివృద్ధికి చల్లా రాజగోపాల్ నాయుడు సేవలు చిరస్మరణీయం





**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని జూనియర్ కళాశాలలో పిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహించిన చల్లా రాజగోపాల్ నాయుడు 26వ వర్ధంతిని ఆయన మనవడు ప్రో ఇన్ లైన్ జిమ్ నిర్వాహకుడు నవీన్ ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి అర్పించే కార్యక్రమం లో అయన తమ్ముడు జిల్లా వినియోగ దారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ దేశం శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్ట్ లింగ ప్రసాద్, పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సెక్రటరీ తిప్పేస్వామి, ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ చౌదరి, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి ప్రసంగిస్తు క్రమశిక్షణ కు మారు పేరు గా, జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మాణంలో, ఇండోర్ స్టేడియం నిర్మాణంలో అడ్మినిస్ట్రేషన్, స్పోర్ట్స్ గేమ్స్ ను జిల్లాలో రాష్ట్రములో శిఖరాగ్ర స్థాయిలో ఉంచిన రాజగోపాల్ నాయుడు సేవలు చిరస్మరణీయమని ఇలాంటి వారి జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబుళరాజు కౌన్సిలర్ సుదీర్, పూల గోవింద్, రోజ్లీ రాజేష్, ముస్తక్, తులసన్న, స్ఫూర్తి నరసింహులు, వెటర్నరీ మల్లి, కుమారుడు చల్లా రాహుల్, సుజనా ఆనంద్, చంద్ర మౌళి, రాజేంద్ర, జ్ఞాన భారతి రమేష్ బాబు, జిపి నారాయణ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పంచిపెట్టారు.

# హంద్రీనీవా ప్రధాన కాలువలో యువకుడు గల్లంతు



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండలంలోని పిసి ప్యాపిలి వద్ద హంద్రీనీవా ప్రధాన కాలువలో యువకుడు గల్లంతైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు వివరాలు గుంటూరు జిల్లా మాచర్ల కు చెందిన అవివాహితుడు నాగిరెడ్డి ప్యాపిలి గ్రామానికి చెందిన రాజశేఖర్ మరి కొంతమంది మిత్రులు బెంగళూరు కేంద్రంగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గ్రామానికి చెందిన మిత్రుడు రాజశేఖర్ స్వగృహానికి మహాలయ పౌర్ణమి పండుగ సందర్భంగా నాగిరెడ్డి మరి కొంతమంది మిత్రులతో కలిసి ప్యాపిలికి వచ్చారు. భోజనం అనంతరం గ్రామానికి సమీపంలో ఉన్న హంద్రీనీవా కాలువ వద్దకు మిత్రులతో కలిసి వెళ్లిన నాగిరెడ్డి ప్రమాదవశాత్తు కృష్ణా జలాల్లోకి పడి గల్లంతయ్యారు. స్థానికులు యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# రజక ఆకాంక్ష సభలో డైరెక్టర్ రామాంజనేయులు




**తాడిపత్రి,మేజర్ న్యూస్:** ఉమ్మడి విశాఖ రజక సేవా సంఘాల ఆధ్వర్యంలో వైజాగ్ లో ఆదివారం జరిగిన రజక ఆకాంక్ష సభ 2 లో రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు పాల్గొన్నారు. రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, మాజీ ఎమ్మెల్యే దువాలకు రామారావు అధ్యక్షులు జరిగిన ఈ సభ సమావేశానికి రాష్ట్రంలో ఉన్న మంత్రులు సత్య కుమార్ యాదవ్, కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకుల సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చినట్లు డైరెక్టర్ రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రజక సేవా సంఘాల రజకులు పెద్ద ఎత్తున పాల్గొనట్లు తెలిపారు.



## ఆర్టీసీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

### – ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జే రాజారెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటి యూసి రాష్ట్ర కార్యదర్శి జె రాజారెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్ లో జిల్లా ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ ఆర్టీసీ ఔట్సోర్సింగ్ కార్మికులకు యాజమాన్యం నిర్ణయించిన జీతాలు ప్రకారం కార్మికులకు కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదన్నారు.ఇచ్చే వేతనాల్లో భారీ వ్యత్యాసాలు ఉన్నాయన్నారు.ఔట్సోర్సింగ్ కార్మికులకు లేబర్ యాక్ట్ ప్రకారము కార్మికులకు రావలసిన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఔట్సోర్సింగ్ కార్మికులకు ఈఎస్ఐ,ఈపీఎఫ్ లు సక్రమంగా కాంట్రాక్టర్లు చెల్లించేలా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చెల్లించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు.ఏపీపీటీడీ అవుట్సోర్సింగ్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ అవుట్సోర్సింగ్ కార్మికులకు జాతీయ,పండుగ సెలవులు వర్తింపజేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈఎస్ఐ కార్డులు వెంటనే కాంట్రాక్టర్ ఇవ్వాలన్నారు.జిఓ నెం 7 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు.కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి నేరుగా ఆర్టీసీ నే వేతనాలు ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు ,ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఓబుల్ రత్నం, అనంతపురం డిపో ప్రెసిడెంట్ ఎస్ ఆర్ ఖాన్ ,ఏపీ పి టి డి ఔట్సోర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గంగాంజనేయులు,జిల్లా అధ్యక్షుడు ఎరుకుల ఈరన్న ,జిల్లా కార్యదర్శి ధర్మానాయక్ , జిల్లా కోశాధికారి రామకృష్ణ, జిల్లా జాయింట్ సెక్రటరీ రసూల్, పవన్ తదితరులు కార్మికులు అందరూ పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ధ్వంసం చేసి.. కాపర్ వైర్ అపహరణ

### మండలంలో చెలరేగిన దొంగలు...హడలిపోతున్న రైతన్నలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : గత కొన్ని రోజులు గా మండల వ్యాప్తంగా రైతుల వ్యవసాయ పొలాల్లో ఉన్న విద్యు త్ నియంత్రికులను గుర్తు తెలియని వ్యక్తు లు వాటిని పగలగొట్టి అందులో ఉన్న కాపర్ వైరును తీసుకెళ్తున్నారు. అందులో భాగంగానే నల్లమాడ గ్రామానికి చెందిన జి. హైదర్ వలి వ్యవసా య మామిడి తోటలో శనివారం రాత్రి విద్యు త్ ట్రాన్స్ఫార్మర్ ను పగలగొట్టి అందులో ఉన్న వైర్ ఎత్తుకెళ్లి నట్లు బాధిత రైతు పోలీసులకు ఆదివా రం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత కొన్ని రోజులుగా మండలం లోని వ్యవసాయ బోరుబావుల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల పగలగొట్టి అందులో ఉన్న వైరును దొంగలు ఎత్తుకెళ్లారు. దొంగల దోపిడీకి కళ్లెం వేసేవారే లేరా అంటూ రైత న్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దొంగత నాలకు పాల్పడు తున్న వారిని గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలని రైతుల కోరుతున్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### – నియోజకవర్గ చిరు పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు, జనసైనికులు వెంకటేష్ గుప్తా.



మడకశిర, మేజర్ న్యూస్: అనంతపురం పట్టణంలో వచ్చే బుధవారం సీఎం చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బిజెపి జిల్లా అధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి నియోజకవర్గ కూ టమి నాయకులు, అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గ చిరు పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు, జనసైనికులు వెంకటేష్ గుప్తా కూటమి నాయకులకు సూచించారు.

## 20వ తారీకు మహాలయ పక్షాలు మాస శివరాత్రి నాడు సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ముక్తి హొమం ముక్తి దీపం

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రతి కుటుంబంలో గతించిన పెద్దలను పితృదేవతలను గౌరవిస్తూ వారికి ప్రీతికరంగా హొమాలు తర్పణాలు కర్మలు శ్రాద్ధ కర్మలు నిర్వహించడం ప్రతి ఒక్కరి బాధ్యతని లివారి ఆశీర్వాదం మనకు ఎంతో ఉన్నతగతులు అందిస్తుంది అని చిన్మయ మిషన్ అనంతపురం ఇంచార్జ్ స్వామి ఆత్మ విధానంద వారు అన్నారు.ఈ దినం వారి ఆశ్రమంలో ఈనెల 20 తేదీన ఫస్ట్ రోడ్డు శివాలయంలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముక్తి హొమం ముక్తిదీప కార్యక్రమం సంబంధించిన పోస్టర్ను స్వామి గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామివారి మాట్లాడుతూ గరుడ పురాణంలో చెప్పిన విధంగా మహాలయ పక్షాల్లో ప్రతి ఒక్కరూ విధిగా పితృ కార్యక్రమాలు నిర్వహించాలని లేనియెడల వారి శాపానికి గురి అయ్యాయి కుటుంబంలో సమస్యలు ఏర్పడతాయని మనకు ఈ దేహాన్ని ఇచ్చిన పెద్దలను పూజించడం విధిగా చేయాలని దీనినే పితృ యజ్ఞం అని అంటారని ఆయన తెలిపారు.గత 19 సంవత్సరాలుగా ఎంతోమంది అనాధలకు అంతిమ సంస్కారం లు నిర్వహిస్తూ వారికి ఉత్తమ గతులు లభించే విధంగా ప్రతి పుష్కరంలోనూ మహాల్లో పిండ ప్రధానం చేస్తున్న లిసాయి ట్రస్టు రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా ముక్తి హొమం ముక్తి దీపం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయం ఈ కార్యక్రమాన్ని పూర్వ ప్రజలు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. సాయి ట్రస్ట్ అధ్యక్షుడు



డా విజయ సాయికుమార్ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు 1791 మంది ఆత్మ బంధువులకు అంతిమ సంస్కారలు నిర్వహించారని మని ఈ సంవత్సరం కుంభమేళాలోను వారందరికీ పిండ ప్రధాన కార్యక్రమం నిర్వహించి మని ఈనెల 20వ తారీఖున మాస శివరాత్రి రోజు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని మరిన్ని వివరాలకు 87 12345 520, 9666756921 లో సంప్రదించవలసినదిగా కోరుచున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర విజయ్ భాస్కర్ యూట్యూబ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఫిజియోథెరపీ అవగాహన

## ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం

### డా. తమ్మినేని శ్రీలత, కన్సల్టెంట్ ఫిజియోథెరపిస్ట్, కిమ్స్ సవీరా హాస్పిటల్, అనంతపురం



అనంతపురం, మేజర్ న్యూస్ : ఈ సంవత్సర థీమ్ "ఆరోగ్యకరమైన వృద్ధాప్యం". వృద్ధులలో చలనం, స్వతంత్రత మరియు జీవన నాణ్యతను ప్రోత్సహించడంలో ఫిజియోథెరపిస్టుల కీలక పాత్రను తెలియజేస్తుంది. "ఫిజియోథెరపీ ఒక సహాయక సేవ మాత్రమే కాదు, ఇది ఆధునిక వైద్యసేవలో ఒక మూలస్తంభం.

ఈ సంవత్సరం థీమ్ మనకు పునరావాస శక్తిని గుర్తు చేస్తోంది. ఇది కేవలం ఆస్టియోఆర్థ్రైటిస్, చాలా కాలం నుండి ఉన్న నొప్పులు వంటి సమస్యలకు చికిత్స ఇచ్చే ప్రక్రియ మాత్రమే కాదు, జీవితాలను తిరిగి నిలిపే సాధనం కూడా.ఏదైన అనుకొని కారణాలతో చచ్చుబడిన వారు తిరిగి నడక నేర్చుకుంటున్నా, క్రీడాకారుడు మళ్లీ మైదానానికి తిరిగి వస్తున్నా, వృద్ధుడు స్వతంత్రతను తిరిగి పొందుతున్నా, ఈ ప్రతి విజయంలో ఫిజియోథెరపీ ఒక మౌన శక్తిగా నిలుస్తోంది.

**ఫిజియోథెరపీ అంటే ఏమిటి?**

ఇది శారీరక చలనం మరియు పని సామర్థ్యాన్ని తిరిగి పొందించడంపై దృష్టి పెట్టే ఆరోగ్య వృత్తి. శరీరంలోని లోపాలను విశ్లేషించి, నిర్ణయించి, చికిత్స చేస్తారు. వయస్సు పరిమితి లేకుండా స్వతంత్రత, కోలుకోటం, జీవన నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యం.

**ఇది ఎందుకు ముఖ్యమైందో తెలుసా?**

వికలాంగతను నివారించడంలో మరియు చురుకైన వృద్ధాప్యాన్ని ప్రోత్సహించడంలో కీలకం.ఆస్టియోఆర్థ్రైటిస్, స్ట్రోక్, శస్త్రచికిత్సల తర్వాత కోలుకోవడం వంటి పరిస్థితుల్లో నొప్పిని తగ్గించి చలనాన్ని మెరుగుపరుస్తుంది.వృద్ధులలో పడిపోవడం నివారించడంలో మరియు బలహీనతను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

**ఆరోగ్యకరమైన వృద్ధాప్యం మీద దృష్టి:**

ఫిజియోథెరపిస్టులు సురక్షితమైన శారీరక కార్యకలాపాలు మరియు సమతుల్యత శిక్షణను గైడ్ చేస్తారు. వృద్ధుల్లో బలం, సమన్వయం, ఆత్మవిశ్వాసాన్ని కొనసాగించేందుకు సహాయపడతారు. ఆసుపత్రి చేరికలు తగ్గించడంలో మరియు దీర్ఘకాలిక ఆరోగ్యంలో మెరుగుదలకు దోహదపడతారు.

**ఫిజియోథెరపిస్టుల పాత్ర:**

కండరాల, నరాల, గుండె–శ్వాస సంబంధిత పునరావాసంలో నిపుణులు. వైద్య విభాగాల మధ్య సమిష్టి కృషిలో కీలక భాగస్వాములు. రోగి గౌరవం, అధికారవంతమైన వైద్యం, సంపూర్ణ కోలుకోటు కోసం పోరాడే వారు.

**కిమ్స్ సవీరా హాస్పిటల్లో:**

మా విభాగంలో నైపుణ్యం , నూతనతతో ముందడుగు వేస్తోంది.

మరింత మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక పునరావాస కేంద్రం స్థాపించాలన్న నిబద్ధతలో ఉన్నాం.

"ఫిజియోథెరపీ అంటే కేవలం చికిత్స కాదు, అది మార్పు. ఈ వృత్తిని గౌరవిద్దాం, రోగులను శక్తివంతంగా మార్చేద్దాం, గౌరవంతో మానవ సేవ కోసం ఏకమై నిలుద్దాం."

## అనంతపురం జిల్లా ఆర్వీఎస్ఎస్ అధ్యక్షులుగా భోగిమి ధనుంజయ నియామకం..

కదిరి, మేజర్ న్యూస్: పట్టణం లోని బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బంగారు కృష్ణమూర్తి చేతుల మీదుగా అనంతపురం జిల్లా ఆర్ వి ఎస్ ఎస్ అధ్యక్షులుగా రాప్తాడుకు భోగిమి ధనుంజయ గారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. జిల్లా అధ్యక్షులు భోగిమి ధనంజయ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నాకు ఇచ్చిన అవకాశాన్ని వాల్మీకి, బోయ జాతి చిరకాల స్వప్న ఎస్టీ సాధన కోసం అందరిని కలుపుకొని శక్తి మేర కృషి చేస్తానని, అవకాశం కల్పించిన రాష్ట్ర కోర్ కమిటీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎస్ఎస్ నాయకులు రాష్ట్ర ట్రెజరరీ శ్రావణ్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి వాల్మీకి మేకల శివ ప్రసాద్, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు ముద్దుల చిన్న నరసింహులు, మంజునాథ్, యం.నరేష్, యూత్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



అక్కులప్ప, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బి.ఆంజనికుమార్, జిల్లా కార్యదర్శి, పలువురు వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఆటో రంగ కార్మికుల భవిత కోసం చలో పుట్టపర్తి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా ఉచి త బస్సు ప్రయాణం పథకం ద్వారా జీవనో పాధి, ఉనికి కోల్పో తున్న ఆటో రంగ కార్మికుల భవిష్యత్తు. ఆటో రంగ పరిరక్షణ కోసం పుట్టపర్తిలో చేపట్టిన ధర్నా కార్య క్రమాన్ని విజయ వంతం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిదో తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాలు ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా పుట్టపర్తి లోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్య క్రమం నిర్వహిస్తు న్నట్లు ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఆటో కార్మికుల ఉనికి ఉపాధి నిమిత్తం ప్రభు త్వం వెంటనే ఆటో కార్మికులకు వాహన మిత్ర ద్వారా 25వేల రూపాయలు అందజే యాలని, ఎన్నికల సమయంలో నారా లోకేష్ ఇచ్చిన హామీ లను సత్వరమే అమలు చేయాలని సిఐటియు ట్రాన్స్పోర్ట్ రంగా జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, పక్కి రప్ప, నౌషాద్, ముత్తు, ముబారక్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## నేడు పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆటో డ్రైవర్లు నిరసన



అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని భగత్ సింగ్ ఆటో యూనియన్ స్టాండ్ లో ఆటో కార్మికుల సమస్యలపై సోమవారం నిరసన కార్యక్రమం ఆటో డ్రైవర్ల కు పిలుపునిచ్చారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన కార్యక్రమాన్ని ఆటో డ్రైవర్లు తరలి రావాలని ఆదివారం రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిటీ సభ్యుడు కుళ్లాయప్ప ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వి.వి రమణ మాట్లా డుతూ ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్,సిఐటియు ఆధ్వ ర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ప్రారంభించిన రోజే ఆటోలకు డ్రైవర్లకు తగిన న్యాయం చేస్తానని ఏ ఒక్కరూ బాధపడకూడదు అని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇంత వరకు ఆటో డ్రైవర్ల పరిస్థితి ఆలోచించడం లేదని తెలిపారు.శ్రీ శక్తి పథకం మొదలు పెట్టడంతో ప్రయాణికులు ఆటోలకు వెళ్లడం రావడం మానే శారు. ఆటో డ్రైవర్లు ఉపాధిని కోల్పోయి, ఈఎంఐలు ఫైనాన్స్ కట్టుకోలేక పిల్లలను చదివించే కోవడానికి చాలా ఇబ్బందిగా మారిందని, ఇలానే జరిగితే ఆటో డ్రైవర్స్ ఆత్మహత్యలు చేసు కునే పరిస్థితి కలుగుతుందని ఆత్మహ త్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు వేణుగోపాల్, ఉపాధ్యక్షుడు కార్యదర్శి రమేష్, దండు నాగరాజు, బావయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ కమిటీకి ఫ్రీజర్ బాక్స్ వితరణ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక పార్శ్వలింగే శ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కమిటీ సభ్యులకు వేలాది రూపాయలు విలు వచేసే ఫ్రీజర్ బాక్స్ ను తన తల్లి స్వర్గీయ సరోజమ్మ జ్ఞాపకార్థం ధాత వెంకట రమణారెడ్డి అంద జేశారు. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లా డుతూ ఉపాధి నిమిత్తం తాను దూర ప్రాంతంలో ఉన్న సమయంలో తన తల్లి సరోజమ్మ అకస్మా త్తుగా మరణించడం జరిగిందని, కడసారి చూపు కోసం తాను వచ్చేవరకు పార్థీవ దేహాన్ని భద్రపరచ డానికి పలు ఇబ్బం దులు మానసిక క్షుభకు గురికావడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితి ఇతరులకు కలగ కూడదనే ఆలోచనతో మానవ సేవే.. మాధవసేవ.. అన్న దృక్పథంతో ఆదివారం బాధితులు ఎటువంటి ఆందోళ నకు, మానసిక శోభకు గురికాకుండా ప్రశాం తంగా తమ ఆత్మీ యుల అంత్యక్రియలో నిర్వహించుకొనడానికి, తమ బంధువులు స్నేహితులు, ఆత్మీ యులు వచ్చేవరకు పార్థివ దేహాన్ని భద్ర పరచు కొనడానికి అవకాశం కల్పించేలా ఉచితంగా ఫ్రీజర్ బాక్స్ ను అందు బాటులో ఉంచడం జరిగిందన్నారు . ఫ్రీజర్ బాక్స్ అందు బాటులో లేకపోవడం తో స్థానిక బాధితులు ఫ్రీజర్ బాక్స్ నిమిత్తం వేలాది రూపాయలు వెచ్చించి దూర ప్రాంతాల నుండి తరలించాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది. అటువంటి ఇబ్బం దులు తొలగించడానికి ఉచితంగా ఫీచర్ బాక్సును అందించ డానికి ఏర్పాటు చేయడం జరిగింద న్నారు.కుల మతాల



కతీతంగా ప్రతి ఒక్క రూ తమ ఆత్మీయుల అంతిమ సంస్కారాలు జరుపుకొనడానికి ఉచితంగా ఫ్రీజర్ బాక్స్ అందివ్వడం జరుగుతుందని, అవసరమైన వారు 9441617525 నెంబర్ను సంప్రదిం చాలని, మానవతా దృక్పథంతో ఫ్రీజర్ బాక్స్ అందించిన దాత వెంకటర మణారెడ్డి ధాతృ త్వాన్ని కమిటీ సభ్యులు సుదర్శన్ ఈ సందర్భంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో రెడ్డం వెంకటరామిరెడ్డి, సోమల ప్రకాష్, మహర్షి వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కణం ప్రభాకర్, రాజశేఖర్, వెంకటరెడ్డి, ముని రామిరెడ్డి, శ్రీరాములు తదితరులు పాల్గొ న్నారు. దాత వేణుగోపాల్ దేవాల యానికి స్పీకర్లు.. గోవిందు యాంప్లిఫైర్ అందజేశారు. దాతలను దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, పలువురు ప్రజలు అభినందించారు.

# రెవిన్యూ శాఖ మంత్రిని కలిసిన రెవెన్యూ సంఘం నాయకులు

అనంతపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ , స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ఏపీ రెవెన్యూ సర్వీసెస్ మరియు జిల్లా రెవెన్యూ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం సాయంత్రం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లా పర్యటనలో భాగంగా విచ్చేసిన మంత్రిని సంఘం నాయకులు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి జిల్లాలో జరగనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ స్పోర్ట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ కార్యక్రమాలకు హాజరు అవుతానని హామీ ఇచ్చారు.అనంతరం ఉద్యోగులతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా ప్రజలకు చేరువుగా తీసుకెళ్లినందుకు పారదర్శకంగా రెవెన్యూ ఉద్యోగులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజనల్ రెవెన్యూ అధికారి కేశవ నాయుడు, జిల్లా రెవెన్యూ సంఘం అధ్యక్షులు ఆర్. యన్. దివాకర్ రావు , ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, ట్రెజరర్ .పునీత్ బాబు, . ప్రసాద్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ, సత్య సాయి జిల్లా అధ్యక్షులు మధు నాయక్, ఏపీ జెఎసి అమరావతి మహిళా విభాగం చైర్పర్సన్ సురేఖ రావు, రెవిన్యూ



ఉద్యోగుల క్రీడలు సాంస్కృతిక సంఘం సెక్రెటరీ హరిప్రసాద్ రెడ్డి, తహసీల్దార్ హరి కుమార్, రెవిన్యూ ఉద్యోగుల కో ఆపరేటివ్ సంఘ ట్రెజరర్ . సంజీవ్ రాయుడు, గోపి, ఔట్సోర్సెస్ ఉద్యోగుల సంఘం, అధ్యక్షులు నాగేంద్ర, సెక్రటరీ షాకీర్, రాజి తదితరులు పాల్గొన్నారు.

## 9న అన్నదాత పోరు కార్యక్రమానికి తరలిరండి

అమరాపురం మేజర్ న్యూస్ సెప్టెంబర్ 07: మండల కేంద్రమైన అమరాపురం వైయస్సార్ విగ్రహం ఆవరణంలో అన్నదాత పోరు పోస్టర్ల విడుదల కార్యక్రమం ఆదివారం మండల వైకాపా కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గ వైకాపాసమన్వయకర్త ఈర లక్కప్ప, రాష్ట్ర వైకాపా సమితి కార్యదర్శి వాగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ ఎరువులు బ్లాక్ మార్కెట్ పై అన్నదాత పోరు నిరసన కార్యక్రమాన్ని ఈనెల 9న పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వైకాపా నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. పోస్టర్ల విడుదల కార్యక్రమానికి ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచులు గోవిందప్ప, నరసింహప్ప, ఎంపీటీసీలునారాయణ గౌడ్,ధనుంజయ, హనుమంతరాయ, కించప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, %శ్రీ% బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్, మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ వీరజాత రాయప్ప, సీనియర్ నాయకులు ఏ.నారాయణ, పేలుబండ ప్రసాద్, ఆటో తిప్పయ్య, పంచాయతీ కన్వీనర్లు శివారెడ్డి,రవికుమార్, జోగేంద్ర,, మంజు, మల్లికార్జున, నబి రసూల్, ఇషాక్, జెకె మూర్తి, ,భరత రాజుతదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

